# Biblical Foundations For Freedom

Releasing God's Life-changing Truth To A New Generation

ఆయన మిమ్మును గూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయ

# "ఆందోళనలను" అధిగమించుట

## సమాధానము వెదుకుట - దేవున్ని కనుగొనుట




Rev. Paul Bucknell U.S.A.

# మంచితనం మరియు సంతుష్టి

# THE GODLY MAN

When God touches a man's life

దేవుడు

ఒక వ్యక్తిని తాకినప్పుడు అతడు

# దైవ జనుడు

## విషయసూచిక


మంచితనము మరియు సంతుష్టి

దేవుని మంచితనము యొక్క పరిశోధన

మంచి - చెడు

దైవభక్తి మరియు సంతుష్టి

అసంతుష్టి శోధనను పెంచును.

మంచితనము మరియు శ్రమ

మంచి పనులు మరియు రక్షణ

మంచితనమునకు ఒక సందర్భము

మంచితనము  మన జీవితములోనికి పొర్లు చున్నది



రచయిత :

రెవ. పాల్ బక్‌నెల్ USA

అనువాదకులు :

పాస్టర్ ప్రేమానందం

విజయనగరం

# ప్రేమ మోహము కాదు

చాలా మంది ప్రేమలో వారు అనుభవనీయులు అని నమ్ముదురు. ప్రేమ సహజసిద్ధముగా వచ్చును. జీవితాన్ని చూచినట్లయితే అది నిజంకాదు అని చూపును. ప్రేమ ఏ విధము చేతనయినను దేవుని నుండి ఉత్పత్తి అయి ఆయనే ఇచ్చు దైవిక వరమై వున్నది. దేవుడు ప్రేమై వున్నాడు. ప్రేమను గూర్చి తెలుసుకోవడంలో మనిషి జ్ఞానము చాలా మితమై, మంచి మార్గమునుండి త్రిప్పివేసేదై యున్నది. మరియు చాలా చెడుగా వుండును. దేవుని ప్రేమ ఏ విధంగానైనా నిర్బంధ పరిచేదికాదు. గలతీ 5 : 22 - 23 ఈ విషయంలో ప్రేమ... ఇట్టి వాటిని విరోధమైన నియమేదియు లేదు. వెలుగువలె ప్రేమయు తన చేతులను స్వేచ్ఛగా చాపును.

## దేవుని ప్రేమ కూడా తీవ్రమయినది

దేవుని ప్రేమ కిరణాల యొక్క దూసుకుపోయే స్థితిని ఏవి ఆపలేవు. పాపులకొరకు చనిపోవడానికి తన అద్వితీయ కుమారుడైన యేసుక్రీస్తును ఈ లోకములోనికి పంపడంలో దీనిని మనము చూడగలము. నిరీక్షణ, ప్రేమ మరియు సంతోషము ఇవి అన్నియు దేవుని మంచితనము నుండి వచ్చినవై మన యొక్క దుర్భర పరిస్థితిలో మనకు సహాయపడుటకు ఉద్దేశించబడినది. దేవునికి ప్రేమ అవసరత లేదు. ఆయనే ప్రేమస్వరూపియై వున్నాడు. ఏ విధంచేతనయినను, దైవిక ప్రేమ యొక్క ఊట యందు మనమందరం జీవించునట్లు అది మొదట మన ఆత్మలో ప్రవహించును. తరువాత ఇతరుల జీవితములోనికి పోయబడుచున్నది.

Dispersed throughout the world!

**దేవుని ప్రేమ**

లోకమందంతట
వ్యాపించబడినది

## ప్రేమ మరియు భావాలు :-

దేవుని ప్రేమ ఇవ్వడం తెలిసినదై యుండగా, మనిషిప్రేమ అతని భావములకు పరిమితమైయుండి, మరియు శరీర కోరికలతో నిండి యున్నది. ప్రేమ ఇతర వ్యక్తుల నుండి వచ్చు మంచి ఊహలనుండి పుట్టిందే ప్రేమ అనుకుంటారు. అది వారి కొరకు ఆకర్షణ గలదియై యున్నది. వారి ఆకర్షణకు పునాది అనేది ఏది అవసరము లేదు. వారు తరచుగా తాకుచు మాట్లాడుచు క్షణకాలపు చూపులతో వారి హక్కుగా నుండినది. ఇలాటి అసహజమైన లైంగికసంపర్కం, వ్యభిచారము, జారత్వము, మరియు చివరకు విడాకులు మొదలగునవి అన్ని ఈ భక్తిహీనమైన ప్రేమ జ్ఞానమువలన చట్టబద్ధమైనవి. దీనిలో అన్నియు అనుమతించబడినవి. ఇది లేకుండ పూర్వపు నిర్ణయములు అన్ని సంబంధములు క్షణములో మరచిపోబడును. పరస్పర ఆకర్షణే దేవుడుగా చాలా మంది సేవించుచున్నారు. అది తల్లిదండ్రులను లెక్క చేయకుండా సంఘకాపరి సలహా ఖాతరు చేయుకుండా కనీస జ్ఞానము లేకుండా వారిని నడిపించుచున్నది. కోరికలు భావాలే వారి యొక్క దేవుడై యున్నవి.

## దేవుని ప్రేమ "ఒకరినొకరు ప్రేమించుకొనుటకు" అనే మరియొక గొప్ప ఆజ్ఞను ఇచ్చును.

దేవుని ప్రేమ పోయబడకుండా మనిషి ఒకనినొకడు ప్రేమించలేడు. లేనే లేదు. దేవుని ప్రేమ లేకుండా మనము చచ్చిన విద్యుత్ ఘటముల ( బ్యాటరీ) వలే ఉన్నాము. మనము ప్రేమించుటకు రూపించబడినాము గాని ప్రేమించలేక పోతున్నాము. బైబిల్లో 1 కొరింథీ 13 అధ్యాయము గొప్ప ప్రేమ అధ్యాయమును జాగ్రత్తగా ధ్యానము చేసినచో అన్ని గందరగోళమును, ఏది నిజమైన ప్రేమయో తెలుపును. ఇక్కడ మనము ప్రేమ యొక్క నిజమైన ఉద్దేశ్యమును, గుణ లక్షణములను, మరియు కాల పరిమితిని, ఇక్కడ మనము పరిశోధించుదము. క్రైస్తవ్యము ప్రజలు ఏమి చెప్పుచున్నారు అనే దానిమీద నిలబడదుకాని ఏమిచేస్తారు అనే దాని మీద నిలబడును. వారు ఒకరినొకరు ప్రేమించుకుంటున్నారా? లేదా? ఇతరుల అవసరతలను తీర్చవలెనని ప్రేమ మనకు కోరుచున్నది. మన పేరు ప్రఖ్యాతులకు బదులుగా ఉభయుల సంతోషములో ప్రేమ సమానమైనదిగా చేయుచున్నది.

ప్రేమ దాని నిజమైన సంతోషమును తీసివేయబడినప్పుడు దాని నిజత్వము చూపించును. ఒకడు తన దయను, జాగ్రత్తను, దయగా మాట్లాడుట, మంచి కార్యములు మొదలగు వాటిని శాశ్వతమైనవని. ఏలాగు రుజువుచేయును. అతని ప్రేమ యొక్క తాత్పర్యము కఠినమైన, చల్లారిన, కష్టమైన, ప్రేమకు పాత్రుడుగా లేనప్పుడు మరియు చాలా కృతఘ్నతగానున్నప్పుడే. ఇక్కడ మన హృదయ చీకటిని, గర్వమును, అతిశయమును, మన బలమును (నిరోధక శక్తిని) శోధించుకొనిపోయే దేవునియొక్క శక్తిగల ఉన్నత మహిమకరమైన ప్రేమను మనము పరిశోధించుదము. ప్రేమ యొక్క చిహ్నము ఎరుపు హృదయము అనడంలో ఆశ్చర్యం ఏమిలేదు. అది క్రీస్తు రక్తము ముందుగా మన మీద పోయబడి మన జీవితములోనికి దేవుని ప్రేమను ఫలవంతముగా ముద్రించునదై యున్నది.

**కార్య రూపము దాల్చే ప్రేమయొక్క నిర్వచనము:- వారి స్పందనను ఆశించకుండానే ఇతరుల జాగ్రత్తను తీసుకునే సమర్పణ ప్రేమ: ప్రేమ:** మరణమంత బలవంతమైనది, ఈర్ష్యపాతాళమంత కఠోరమైనది. దాని జ్వాలలు అగ్నిజ్వాలా సమములు. అది యెహోవా పుట్టించు జ్వాల. నీ హృదయము మీద నన్ను నామాక్షరముగా ఉంచుము. నీ భుజమునకు నన్ను నామాక్షరముగా నుంచుము. అగాధ సముద్రజలము ప్రేమని ఆర్పజాలదు. నదీ ప్రవాహములు దాని ముంచివేయజాలవు. ప్రేమకై యొకడు తన స్వాస్థ్యమంత ఇచ్చినను తిరస్కారముతో అతడు త్రోసివేయబడును. మాకొక చిన్న చెల్లెలు కలదు. దానికి ఇంకను వయస్సు రాలేదు. వివాహకాలము వచ్చినపుడు మేము దాని విషయమై యేమి చేయుదుము? (పరమ 8 : 6-7)

## "ప్రేమ" అను ఈ ధ్యానము యొక్క ఉద్దేశ్యము

- దేవుడు ఉద్దేశించిన ప్రేమలో మన ఆనందము, నమ్మకము, మరియు సంతోషము అధికమగునట్లు.
- మన జీవితము మీద దేవుని ప్రేమ గొప్ప తాకిడి కలుగునట్లు మనము తెలుసుకొనుటకు,
- మన సంతోషముల కొరకు జీవించుట నుండి మరియు వివాహకాలమందుగాని లేది తరువాత గాని మన శరీరేచ్ఛలమీద జీవించుట నుండి ప్రత్యేకింపబడునట్లు.

# ప్రేమ : దేవుని విధానము

**ప్రేమకు పునాదులు :** దేవుని ప్రేమ వెలుగులో జీవించుటకు మనము చేయబడితిమి. (షరతులు లేని ప్రేమ) :

ఆయన ప్రేమ అర్థమగుటకు పునాది ఏలాంటిదో మనము గ్రహించనేలేదు. దేవుని ప్రేమను అంగీకరించుటకు మరియు స్పందించుటకు ఒక వ్యక్తి ఉన్నప్పుడు. వారు సంతోషము, కృతజ్ఞతతో నిండుకుంటారు. కొందరు ఏలాగైతేనేమి దేవుడు వాగ్దానము చేసిన ప్రేమకు ఏమి సంభవించిందోనని ఆశ్చర్యపడతారు. వారు అది ఆగిపోయినట్లు అనుకుంటారు. వారు గొడ్డు పోయిన, ఫలించని లోకములో విషముతోను ద్వేషముతో, ఒంటరితనముతోను నిండుకొని యున్నారు. వాస్తవానికి దేవుని ప్రేమ ఎన్నటికి తెగిపోదు. దేవుని మంచితనపు ఊట తన సృష్టికొరకు జాగ్రత్తగలదై ప్రత్యేకమైన అనుభూతిని పోయుచున్నది. దేవుడు తనంతటతానే తన సృష్టికొరకు నిత్యమైన కృప సరఫరా చేయుచున్నాడు.





మత్తయి 5 : 44-48లో యేసు యొక్క మాటలు వైపు చూడండి. ప్రేమను పొందుట, మరియు ప్రేమను ఇచ్చుట అనే రెండు ఆలోచనలను ఏలాగు కలుపుచున్నాడో గమనించండి.

| | |
|---|---|
| **ప్రేమను పొందుట :** మనము మంచి వారమైననూ చెడ్డవారమైననూ దేవుని నిత్య జాగ్రతను మరియు ప్రేమను పొందుకొను చున్నాము. దేవుని ప్రేమయందు మనం జీవించుచున్నాము. ఎవరు దానిని కాదనలేరు. అపును మనం కష్ట సమయముల ద్వారా వెళ్లవచ్చును. గాని చివరలో మనమంతా దేవుని అనుదిన జాగ్రత్త మన జీవితములకొరకు మనమేలాగు ప్రతిస్పదింస్తున్నామో లెక్క అప్పజెప్పవలసిన వారమై యున్నాము. మనలో ఒకరైనను నీ దేవుడు మన కొరకు సరఫరా చేయలేదు అని చెప్పజాలడు. దేవుని ప్రేమ నియమము మన బాహ్యకార్యములు లేక నిత్యముండే మంచితనం మీద ఆధారపడి లేదు. | నేను చెప్పుచున్నాను. పరలోకమందున్న మీ తండ్రికి, మీరు కుమారులగునట్లు మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారి కొరకు ప్రార్థన చేయుడి. ఆయన మంచి వారి మీదను, చెడ్డవారి మీదను సూర్యుని ఉదయింపచేయుచున్నాడు. నీతిమంతుల మీదను అనీతిమంతుల మీదను వర్షమును కురిపించుచున్నాడు<br>మత్తయి 5 : 44 - 45 |
| **ప్రేమను ఇచ్చుట :** ఈ ప్రేమ యొక్క సరఫరా ఉన్నందుచేత ఇతరులను మనం ఆదరించు విధానములో ఇతరుల కొరకు ఈరకమైన జాగ్రత్త వహించుటకు కనిపెట్టుచున్నాము. మనం ఒకరితోనొకరు ప్రేమతో ఆదరించు భాధ్యులమై యున్నాము. దేవుడు నీతిమంతులను మాత్రం ప్రేమించుట కాదు మరియు మనం కూడా అందరిని ప్రేమింపబద్ధులమై యున్నాము. | మిమ్ములను ప్రేమించిన వారిని మీరు ప్రేమించినట్లయితే మీకు ఫలమేమి? సుంకరులును ఆలాగు చేయుటలేదా? మీరు మీ సహోదరులకు వందనములు చెప్పిన యెడల ఇతరులకంటే ఎక్కువైనది మీరు చేసినదేమి? అన్యులును ఆలాగు చేయుటలేదా?<br>కావున మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడైయున్న ప్రకారము మీరును పరిపూర్ణులై యుండుడి.<br>మత్తయి 5 : 46- 48 |

## కృతఘ్నత యొక్క ఎదుగుదల :

మనం తరచూ దేవుని ప్రేమ యొక్క అనేక విషయాలు కలిగిన చిత్రమును కోల్పోవుచున్నాము ఎందుచేతనంటే దీనిని మనం అనుమతి కొరకు తీసుకుంటున్నాము. తన ప్రేమయొక్క వరములను మనకు సరఫరా చేసిన దేవునిని మనము లెక్కచేయకపోతిమి. మనము వరములను ఇష్టపడుచున్నాము. వాటిని ఇచ్చే వానిని మరచిపోవుచున్నాము. మనం జీవాన్నీ దాని వరమును లింగబేధము లేకుండా ఆదరించుచున్నాము. మనము లింగ బేధములేని మాతృ స్వభావము అని అంటాము. కొన్నింటిని మనం సమ్మతి కొరకు తీసుకోగలం ఏదైతేనేమి మనం దేవుడు అనేవాడు ఆయన వరములన్నిటి వెనుక ఉన్నారని కనుగొన్నప్పుడు మన తీవ్రమైన పొరపాటును గ్రహించాలి.

మన యొక్క కృతఘ్నత యొక్క పాపము దినముల వెంబడి దినము ఆయన ప్రేమను కొల్లగొట్టుచున్నది. మనము జాగ్రత్త పడుచున్నప్పటికిని ఇంకనూ మనం కృతజ్ఞతను తెలుపలేకపోవుచున్నాము. మంచి వాడిగా పిలువబడినవాడు దేవుని అవసరత అక్కర్లేదు అనుకున్నవాడు స్వనమ్మకస్థుడై కృతఘ్నతతో మారు వేషంలో తిరుగుటకు హీనుడైనాడని తనతో తాను గ్రహించును. తండ్రి పిల్లవానికి తన దగ్గర ఉన్నది తీసుకోడానికి అనుమతినిచ్చి కృతజ్ఞత చెప్పుటకు అనుమతి ఇవ్వడా యేమి? ఈ మధ్య ఒక వ్యక్తి చెప్పగా విన్నాను. జపాన్ హైస్కూల్ క్రిస్టమస్ బహుమతిని పొందిన విద్యార్థిని (వస్తుమార్పిడి వలె) మార్పుచేసుకొంది. అతడు తన స్నేహితునితో దర్శించిన కుటుంబమునకు చెందినవాడుకాడు కాని బహుమతిరి పొందినవాడుగా, మర్యాదాపూర్వకంగా అతడు తన కృతజ్ఞతను తెలిపియున్నాడు. "మీరు చాలా ఔదార్యము గలవారు" అన్నాడు. "అతిధ్యమిచ్చువాడు" ఎంతో ఆనందించినాడు. దేవునితో అయిననూ ఇంతే ! మనం సత్ [illegible] నియమమును ఎంతో నిర్లక్ష్యము చేసితిమి. కృతఘ్నత అనేది అవిశ్వాసమును తెలియపరచుటయై యున్నది.




దేవుని ప్రేమ ప్రవహించుట

1. దేవుడు గొప్ప ప్రేమ ప్రారంభకుడు. అందుచేత దేవుడు ప్రేమయై యున్నాడు. మనము పాపరోగలోకములోనికి ఆయన ప్రేమ ప్రవేశించబడడం చూస్తాము.
2. మనము ఆయన ప్రేమను పొందుకొనువారమై యున్నాము. మన జీవితములో ఆయన ప్రేమ ప్రేమ స్వభావమును సృష్టించును. మన తండ్రియైన దేవుని వలన బంధుత్వ జాగ్రత్త నిర్మాణాత్మకమైన బంధమునకు కట్టుబడితిమి.
3. మనము ఇతరులకు దేవుని ప్రేమను తీసుకుపోవాలి. ఆయన ప్రేమమున దేవుడు మనకు ఏమిచేశాడో దానికి ప్రతిబింభముగా మనమున్నాము. వారు దేవుని ప్రేమను స్పష్టంగా చూపి ఆయనవద్ద తెచ్చుటకు వారు సాధ్యమైన వారు.

**ప్రేమ యొక్క తర్ఫీదు :** దేవుని ప్రేమ బలవంతమైనదై, నిత్యముండినది మరియు చాలా శక్తివంతమైనది. మన జీవితాలు ప్రేమ సన్నిధానము వలన మార్పు చెందుచుండును. నిజమైనప్రేమంతా దేవుని నుండి పుట్టినది. క్రైస్తవులు వారి జీవితాలలో ఈ ప్రేమను పొందుకొని దేవుని ప్రేమను ప్రజలు తెలుసుకునేటట్లుగా ప్రతిఫలింపజేయాలి. స్థిరమైన వివాహము బిడ్డ కొరకు నిజమైన ప్రేమయొక్క సందర్భమును సరఫరా చేయును. దీనిని నన్నుఉదహరించనీయుడి.

మేము 2 నెలల వయస్సుగల చిన్నపాపను కలిగియున్నాము. తనకంటే పైనున్నవారి కొరకు ఆమె జాగ్రత్త తీసుకొనేటట్లుగా ఈ బాలికకు మీరు ఏలాగు తర్ఫీదు ఇయ్యగలరు? ప్రేమలో ఒకే విధానము ఉంది. ఈ చిన్నబిడ్డ ప్రేమను పొందుకొనుటకు చేయబడిన వ్యక్తి. ప్రేమకు ఆమె అద్భుతముగా ప్రతి స్పందించుటకు ఆమె రూపొందించబడింది. అయితే ప్రేమ యొక్క వివరము అర్థముకాని చిన్న బిడ్డకు ఒకడు ఏలాగు తర్ఫీదు ఇవ్వగలడు? మనము సులువుగా ఆమెను ప్రేమిస్తాము. కుటుంబము మరియు స్నేహితులు అతి ప్రేమ కలిగి, దయగల మాటలు ( ముద్దు మాటలు) ప్రేమగల అభినయముతో ఈ చిన్న బిడ్డ ప్రేమ సన్నిధానములలో జీవించుచున్నానా? లేదా అని ఎన్నడు ప్రశ్నించకుండునట్లు ప్రేమచూపుదుము. రాత్రి పగలు, ఏడుపు లేక ఆకలి లేకుండా ఆమె తల్లి నిత్యమైన ప్రేమ ప్రవాహమును ఆమెపై పోయును. ఈ ప్రేమ నుండి తండ్రి ప్రేమ మరియు బంధువుల ప్రేమ నుండి బిడ్డ త్వరగా అనుకరించుటకు నేర్చుకొని ఇతరులకు ఆ ప్రేమను చూపుటకు నేర్చుకొనును. ఈ ఉదయమే ఒక కుమారుడు మాట్లాడుచూ, గిలగింతలు పెట్టుచూ మా చిన్న పాపతో ఆడుకొనుచుండెను. ఆమె అతనికి తన నవ్వును సమాధానముగా ఇచ్చెను.

**ప్రేమ లేని విషాద జీవితము :-** పిల్లలపై వుంచవలసిన చేతిని తల్లులు అలాకాకుండా ఇతరులను సాకుటకు ఉంచుట విచారకరం. ఇది దేవుడు తాను ఏమి చేయుటకు బద్ధుడైయున్నాడో దానిని సరఫరా చేయుటకు ఆయనకు సమయము లేనందుచేత దేవుడు తన సృష్టిని మరొకలాగ త్రిప్పివేసినట్లుగా ఇది వున్నది. మీ పిల్లలను ప్రేమించుటకు వేరొకరికి జీతము ఇవ్వడం ఊహించుకోండి. తల్లి బిడ్డను ఎంతో ప్రేమించాలి. బిడ్డ ఈ పరిస్థితిలో తరచూ అబద్రతను ఊహిస్తుంది. వారికి నిత్యముండేటి ప్రేమ సరియైన ఆటవిడుపుతో కావాల్సివుంది. తల్లి పని నుండి ఇంటికి వచ్చినపుడు ఎప్పుడో గాని అవసరమైన ప్రేమను పంచి యిచ్చుటకు సమయముండదు.

మనము నీరుగాని, విద్యుత్‌గాని, లేక పీల్చుకొనుటకు ప్రాణవాయువు సరఫరాగాని ఆగిఆగి సరఫరా అయినట్లయితే దానిని ఏలాగు ఇష్టపడుదుము. ఇది కొన్ని సమయాలకు జాగ్రత్త అయినదే అయినను విచారకరమైన అవసరమే. దీనర్థము అలాంటి తల్లులు పనికేగాని ప్రేమకు పనికిరాని వారని విమర్శించుట కాదు. చాలా సందర్భాలలో తండ్రులు దీనంగా ఈ పనిచేస్తారు. ఏదైతేనేమి తల్లిదండ్రుల పట్ల దేవుని ప్రణాళికను నిర్లక్ష్యము చేసే మనస్సు కలిగిన వారికి వ్యతిరేముగా మాట్లాడుచున్నాము. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల బాహాటముగా తమ ప్రేమను చూపవలెను. తమ ఆనందము, లాభము విడిచిపెట్టి, తమ పిల్లలనుగూర్చిన ప్రేమ విడిచిపెట్టుట కూడదు.

**ఎప్పుడు ఇది నిత్య ప్రవాహమైన ప్రేమను కోల్పోతే, అప్పుడు బిడ్డ శ్రమలలో ఎదుగుతుంది.**

- బిడ్డ ప్రేమనియమము, ఉదారతను అభ్యసించుట లేక గౌరవించుట తెలిసికొనక పోవును.
- బిడ్డ చేయి చేసుకోవడం తెలిసి కొనుటతోనే ఉండును. బలప్రయోగం, ఇతరులపై ప్రభలమై యుండుట, అసహ్యించుకొనుట, మరియు ద్వేషముతో ఉండును.
- బిడ్డ అన్ని రకములైన చెడునడత ప్రవర్తనను అనుసరించును.
- బిడ్డ అన్ని రకములైన అబద్రతా భావముతో ఎదుగును, అది భయపడుటకును, చింతకును నడిపించును.
- బిడ్డ ఆదరణ కొరకు వెదకును, (శ్రద్ధ, స్నేహితులు, లైంగిక వాంఛ మొదలగు) అవి ఎక్కడ దొరుకునో అక్కడ వెదకును.

ఈ రకమైన సమాజములో ముఠాలు విస్తరిస్తాయి.

ప్రేమ గల వాతావరణ పరిస్థితులలో జీవించున్న వారైననూ దయ ఔదార్యము కలిగి యుండునట్లు వారికి తర్ఫీదు అవసరము. ఈలాటి వ్యక్తి పరిపూర్ణుడు అని చెప్పడం దీని అర్ధంకాదు. ఈ మంచి హృదయము కలిగిన వ్యక్తికి ఇంకా నిజమైన ప్రేమగల హృదయము కొరకు దేవునిని కనుగొనుట అవసరమై యున్నది. మనంవారికి బయటకు ఆ తర్ఫీదు ఇవ్వగలం అయితే ప్రతివారు దేవుని శక్తి ప్రేమగల జీవితం జీవించుటకు లోపల అవసరమైయున్నారు.

అన్వయ సంగ్రహము : - బహిరంగంగాగాని ప్రత్యేకంగాగాని "నర్సరీ కేర్" అనేది పెద్ద పొరపాటు. చికాకు పరిచే ఈ సమస్యను సంఘము కలిగి యుంది. వారు తల్లిదండ్రులను తప్పుడు నిర్ణయము తీసుకొనునట్లు ప్రోత్సహించును. పిల్లలకు ఎక్కువ నవ్వు పుట్టించే సమయం ఇవ్వడంకన్నా నిజంగా తల్లిదండ్రులు యింటిలో తయారైన ప్రేమను వారికి ఇచ్చిన ఎక్కువగా అవసరమై యున్నది. ప్రజలు తమ తల్లిదండ్రులవద్ద నుండి పొందు ప్రేమను కలిగియుండకపోవచ్చు. వారు నిజంగా గాయపడియుందురు. దేవుని ప్రేమను పొందుకోవాలి అని వారు తెలిసికొనుటవలన, ఆమోదయోగ్యముకాని ప్రవర్తన వలన కలుగు ఈ ఉద్రేక బాదలన్నింటినుండి వారు స్వస్థత పొందుదురు. దేవుని ప్రేమస్థానములో మరొకటిగా వుంచుటకు తల్లిదండ్రుల ప్రేమ సరిపోతుందని మనము ఎన్నిటికీ పోల్చలేము. తల్లిదండ్రుల ప్రేమ అన్ని విధములైన ప్రేమను, దేవుని ప్రేమను గుర్తించుటకు మనలను నడిపిస్తుంది. ఇప్పుడు దేవుని ప్రేమ ఎట్టిదో చూద్దాం.

# దేవుడు ప్రేమయై యున్నాడు

## దేవుడు ప్రేమయై యున్నాడు.

మనము ప్రేమను గూర్చి తెలుసుకోవాలనుకుంటే అప్పుడు దేవుని గూర్చి తెలుసుకోవాలి. ప్రేమ యొక్క భావములు త్వరగా శ్రమలు, పరీక్షలు క్రిందగా వెళుతుంటాయి. కాని నిజమైన ప్రేమ దేవుని పట్టుదలనుండివచ్చినది. ప్రేమ మీద బోధ మరియు వివరణలు మనము ఎక్కడనుండి కనుగొనగలము? 1 యోహాను 4 గుర్తుంచుకోదగిన మాటల సముదాయము అది. దేవుడికి తనతో ప్రేమకు ఏలాటి సంబంధం ఉందో బయలు పరచును. రెండుసార్లు ప్రేమ దేవునితో సమానంగా పోల్చబడింది.

- ప్రేమించుట తెలియనివాడు (ప్రేమలేనివాడు) దేవుని ఎరిగినవాడుకాడు, దేవుడు ప్రేమయై యున్నాడు. 1 యోహాను 4:8)
- మన యెడల దేవునికి వున్న ప్రేమను మన మెరిగిన వారమై దాని నమ్ముకొని యున్నాము. దేవుడు ప్రేమయై యున్నాడు. ప్రేమయందు నిలిచియుండువాడు దేవుని యందు నిలిచి యున్నాడు దేవుడు వాని యందు నిలిచి యుండును. 1 యోహాను 4 : 16).

రెండు వరుసలలోను యోహాను గుర్తించదగిన " దేవుడు ప్రేమయై యున్నాడు" అనే మాటను వాడుచున్నాడు. ప్రేమ యొక్క వ్యక్తిత్వమును ఏదైనా చేయుట వలన మనము గందరగోళపడుచున్నట్లయితే, ఇక్కడ మనము వెంటనే వెలిగించబడాలి. ప్రేమ యొక్క మూలము మన జీవితమును తాకుటకు దేవుని లాగానే చాలా శక్తివంతమైయున్నది. దేవుడు తనసర్వ శక్తి మరియు ప్రభావములో ప్రేమయై యున్నట్లు తెలియును. దేవుడు కలిగియున్న ప్రతిది ఆయన ప్రేమ యొక్క మహిమలో ప్రకాశించును.

## ప్రేమ ఎక్కడనుండి వచ్చును.


క్రైస్తవుని ప్రథమ గురి దేవునిని, మనిషిని ప్రేమించడమే. ప్రేమ యెక్కడ నుండి రాబోవుచున్నది? అని మన మడుగనవరత వుంది? 1 యోహాను నుండి ఈ వచనముల ధ్యానము తరువాత "మేము నమ్ముచున్నాము" మనము ఇచ్చుటకుముందు దేవునిప్రేమను మొదట మనం అనుభవించనవసరత వుంది అనేదానికి మీరు మాతో కలిసి నిశ్చయములోకి వస్తారని మనము దీనిని నిశ్చయ (రూఢి)పరచే లేఖనమువైపు చుద్దాం.

| | |
|---|---|
| 1 యోహాను 4 : 7 | ప్రియులారా మనము ఒకరినొకరము ప్రేమించుదము. ప్రేమ దేవుని నుండియై యున్నది. ప్రేమించు ప్రతివాడు దేవుని వలన పుట్టినవాడై దేవుని ఎరిగినవాడై యున్నాడు. |
| 1 యోహాను 4 : 10 | మనము దేవుని ప్రేమింతుమని కాదు అనే మనలను ప్రేమించి, మన పాపములకు ప్రాయశ్చిత్తమై యుండుటకు తన కుమారుని పంపెను. |
| 1 యోహాను 4 : 9 | మనము ఆయన ద్వారా జీవించునట్లు, దేవుడు తన అద్వితీయ కుమారుని లోకములోనికి పంపెను. దీని వలన దేవుడు మన యందుంచిన ప్రేమ ప్రత్యక్ష పరచబడెను. |
| 1 యోహాను 4 : 11 | ప్రియులారా మనలను ఈలాగు ప్రేమింపగా మనమొకనినొకడు ప్రేమింపబద్ధులమై యున్నాము. |
| 1 యోహాను 4 : 12 | ఏ మానవుడు దేవుని ఎప్పుడు చూచి యుండలేదు. మనమొకనినొకడు ప్రేమించిన యెడల దేవుడు మనయందు నిలచి యుండును. ఆయన ప్రేమ మనయందు సంపూర్ణమగును. |

ప్రతి విషయములో ప్రేమయొక్క మొత్తము ఒనరు దేవుని నుండియై యున్నట్లుగా మనము చూడగలము. ఇతరులను ప్రేమించే స్థితి మొదట దేవుని యొక్క ప్రేమను అనుభవించాలి. దేవుని ప్రేమ తన కుమారుడైన యేసు క్రీస్తును అతడు పంపినపుడు వివరముగా చూపబడినది. తన అద్వితీయ కుమారుని తన ప్రజల కొరకు చనిపోవుటకు పంపెను. ఒక వ్యక్తి క్రైస్తవుడైనపుడు ఖచ్చితముగా నిజానికి మనము కనుగొంటున్నాము. క్రీస్తు ద్వారా ప్రేమను తెలిసికొనుటకు ఆ వ్యక్తి వచ్చుచున్నాడు. మనము తరుచూ అడుగుదుము. ఒక వ్యక్తి యేసు క్రీస్తులో నమ్మకముంచుచున్నాడా లేదా? అని మనము అడగవచ్చు క్రీస్తు నందు దేవుని ప్రేమను వారు ఎరిగియున్నారా?

## దేవుని ప్రేమ ఫలము

ఆవాదన చాలా బలమైనది. యోహాను చివరిగా ముగింపు మాటలను చెప్పుచున్నాడు అదేమంటే ఒక వ్యక్తి దేవునిని కలుసుకొొన లేనట్లయితే అతడు దేవునిని మనిషిని ప్రేమించలేడు. ఒకడు దేవుని ప్రేమించే విధానం ఏమంటే ఆయనకు లోబడటమే. దేవునిని తెలిసి కొన్నాము అనుటకు ఇతర రుజువులు ఉన్నట్లు మనం నిరీక్షిస్తాము. సంఘమునకు వెళ్ళుట, మంచి చేయుటకు ప్రయత్నించుట, అయితే ఆయన మనలను చేయమన్న దానికి లోబడుట నిజమైన పరీక్ష ముఖ్యమైన ప్రాథమిక ఆజ్ఞలలో ఒకటి తోటి సహోదరుని ప్రేమించుట అనేది.




దేవుని ప్రేమ అనుసరి మన హృదయములో ఆయన ప్రేమ ఫలాలను ఇస్తుంది

- దేవుని ప్రేమించువాడు తన సహోదరుని కూడా ప్రేమింపవలెనను ఆజ్ఞను మనమాయన వలన పొంది యున్నాము. 1 యోహా 4 : 21
- మనము దేవుని ప్రేమించుచూ ఆయన ఆజ్ఞలను నెరవేర్చువారమైతిమా దేవుని పిల్లలను ప్రేమించుచున్నామని దాని వలననే ఎరుగుదము.1యోహా 5:2

## దేవుని ప్రేమ పరీక్షలు 1 యోహాను 4 అధ్యాయము

మనం దేవునిప్రేమను తెలుసుకున్నామో లేదో అని, ఆజ్ఞలకు లోబడే పరీక్ష ఏలాగోననని మనం ఆశ్చర్యపోవచ్చు. జవాబు నిజానికి చాలా తేలికైనదే అయినను అది చాలా మంది ప్రజలు దాని సంబంధాన్ని కోల్పోయినట్లు కనబడుచున్నారు. దేవుని ప్రేమ ఆయన ఆజ్ఞలు ద్వారా కనబడును. ఆయనను తెలిసికొనునట్లు చాలినంత ప్రత్యక్షతకలిగి యుండునట్లు మరియు జీవితము నింపుదలతోఉండునట్లు దేవుడు తన ప్రేమలో ఆజ్ఞను ఉంచియున్నాడు. ప్రతి ఆజ్ఞ మనలను బాగుగా కాపాడుటకు ప్రేమపలుకుగా (మెల్లనిపలుకు) గా వున్నది. తల్లిదండ్రులు పిల్లల యొక్క ఆశీర్వాదము కొరకు నియమములు ఆజ్ఞలు ఇచ్చెదరు. తల్లిదండ్రులు పిల్లలను గాయపరచుటకు వెదకరు లేక నియమములవలన వారి పిల్లలను వెనుకకు లాగి పట్టుకొనరు. ఆజ్ఞలుప్రత్యేకతను కలిగియుండి ఒక్కొక్క దానితో అది ఆజ్ఞయొక్క ప్రత్యేకనిధిని కలిగివున్నాయి. దేవుని దృష్టిలోనుండి తలిదండ్రుల నుండి వారి పిల్లలయొద్దకు అవి దిగి వెళ్ళుచున్నవి. దేవుడు మనలను కాపాడుటకు తన సత్యములను కఠినమైన ఆజ్ఞలరూపములో బయలుపరచెను. అందుకే యోహాను 5:3 లో ఇది చెప్పెను.

మన మాయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట. ఆయన ఆజ్ఞలు భారమైనవికావు ఇక్కడ మరియొక ప్రేమ పరీక్ష చేర్చబడింది. (1) మనం సహోదరులను ప్రేమించాలి

- దేవుడు ప్రేమా స్వరూపి. ప్రేమ లేనివాడు దేవుని ఎరుగడు యోహా 4 : 8
- ఎవడైనను - దేవుని ప్రేమించుచున్నాను అని చెప్పి, తన సహోదరుని ద్వేషించిన యెడల అతడు అబద్ధికుడు అగును తాను చూచిన సహోదరుని ప్రేమించలేని వాడు, తాను చూడని దేవుని ప్రేమించలేడు. యోహాను 4 : 20.

ఈ విధంగా యోహాను వాటిని వచించుటచేత మనం పరీక్షలని పిలుచుచున్నాము. వాస్తవానికి అది దేవుని ప్రేమను తెలిపే ప్రవాహం. యాపిల్ చెట్టు యాపల్ పండ్లను కాయునట్లుగానే దేవునిని తెలుసుకొనినవారు ఆయన ప్రేమ ఫలమును ఫలింపవలెను. ఈ విషయంలో దేవుని ప్రేమ ఒకరినొకరు ప్రేమించుకొనుటకు కారణమైనట్లు మనం కనుగొనుచున్నాము. మన నూతన స్వభావ సిద్ధంగా దేవుడు ప్రేమించువాటిని మనము ప్రేమించుదము. దేవుడు ఓర్పును ఇతరులకు సహాయపడేటట్లుగా, జాగ్రత్త కలిగినట్లుగానే మనమును, ఓర్పును, జాగ్రత్తను కలిగి ఇతరులకు సహాయపడెదము. ఈ ప్రేమ కోపపడకుండునట్లును, ప్రేమించునట్లును మనకు కారణముగాకూడా ఉండును. హఠాత్తుగా మనము మన హృదయాలు దేవునికి మూసికొనిపోయినట్లుగా ద్వేషముతో నిండి పోయినట్లును మరియు ఆయన ప్రేమ మన మీద కురిసిన జల్లులను త్రిప్పివేసినట్లుగానున్నవి.

- మీలో ఎవడైనను దేవుని కృపను పొందకుండా తప్పిపోవునేమోననియు చేదైన వేరు ఏదైనను మొలచి కలవర పరచుట వలన అనేకులు అపవిత్రులైపోవుదురేమో అనియు చూచుకొనుడి (హెబ్రీ 12: 15)
- సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి దూషణ సమస్తమైన దుష్టత్వము మీరు విసర్జించుడి ( ఎఫెసీ 4 : 31)

దీనంతటినిగూర్చి మనము ఆలోచించినట్లేతే సంబంధబాంధవ్యములను నాశనముచేసేటి, నష్టమును కలిగించు ఈ విషయమును చేయకుండునట్లు దేవుడు మనలను ఆపుచున్నట్లుగా మనము ఈ విషయములో కనుగొనగలము. దేవుని ఆజ్ఞలు మన మంచికే అన్నట్లు ఉన్నవి. అవి మనలను మనము ఒక వేళ ప్రేమకలిగిన కుటుంబములోనుండి పైకి రాకపోయినప్పటికినీ మనము ఒకరినొకరు ప్రేమించుకునేటట్లు చేయును. అది విమానము చెడు వాతావరణంలో భూమిమీద దిగునట్లు ఉపయోగపడు లైట్లు వలె ఉండును. మనం గలిబిలిగను చక్కగా నుండక పోయినపుడు మాత్రమే అది మనకు అవసరమై యున్నది. క్రైస్తవుని ముఖ్య గురి దేవునిని మనిషిని ప్రేమించడము. ఇది యేసు గొప్ప ఆజ్ఞ అయిన దానిని చిన్న ప్రశ్నగా సూక్ష్మీకరించాడు ఏది గొప్ప ఆజ్ఞ అన్నట్లుగా ఏదైతేనేమి వారి జీవితములు మొదట మారక పోయినట్లయితే ఈ ప్రేమ అసాధ్యము. మనం దీనిని మనం రూఢి పరచు లేఖనముపైపు చూద్దాం.

అన్వయ సంగ్రహము :- ఆచరణార్థమైన కొన్ని సంగతులు

- క్రైస్తవ అనుభవము మత సంబంధమైన అనుభవాలలో వేళ్ళు తన్ని ఉండేటిది కాదు. కానీ దేవుని యొక్క అనుభవములో సరాసరిగా ఉండేటిది. ఒక వ్యక్తి దేవుని ప్రేమ స్వభావమును పొందుటకు తిరిగి జన్మించిన అనుభవము అవసరమై యున్నది. మత కార్యకలాపములు మనలను మోసగించుటకు సరిపోవునుగాని రక్షించుటకు కాదు.
- మనం నిజముగా ఆయన నుండి వచ్చిన ప్రేమను ఇతరులను ప్రేమించుటకు ఉపయోగించుచున్నామా? లేదా? అనేదాని ద్వారా దేవునివి ఎలగే నిజ పరీక్ష వచ్చును. ఇది ద్వేషమును మరియు క్షమించలేని హృదయమును వెంటనే దేవుని ప్రేమగల హృదయంతో ఎదుర్కొనునట్లు త్వరగా అవసరమై యున్నది.
- మన కార్య రూపము దాల్చని ప్రేమను తయారుచేయుటకు ప్రయత్నించవలసిన అవసరము లేదు. విశ్వాసమువలననే ప్రేమ గల జీవితము జీవించుచున్నాము. మనలో మనము ప్రేమ లేకుండినట్లున్న పరిస్థితులను తెలిసికొనిన చోట, మనమా పరిస్థితులను ఎదుర్కొనినపుడు, మనం కావలసిన ప్రేమ కొరకు దేవునిని ఆశ్రయించవలసియున్నాము. ఇది ఆచరణార్థమైన సాధారణ అర్థం ఏమిటంటే మన యొక్క నిజమైన నిరాశ పరిస్థితిని, ఆయనకు చెప్పి దేవునికి మొరపెట్టుటయై యున్నది. మన యొక్క సరియైన విషయాలు చేయలేని అసామర్థ్యతనై, ఆయన ప్రేమ మనలను వశపరచుకొనునట్లు

# నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించుము

## రోమా 13 : 8-10

### రోమా 13 : 8-10 ఒక గొప్ప సంగ్రహ కథనము

8 ఒకనినొకడు ప్రేమించుట విషయములోతప్ప మరి ఏమియు ఎవనికిని అచ్చియుండవద్దు. పొరుగువానిని ప్రేమించువాడే ధర్మశాస్త్రము నెరవేర్చినవాడు.
9 ఎలాగనగా వ్యభిచరింపవద్దు, నర హత్య చేయవద్దు, దొంగిలించవద్దు, ఆశింపవద్దు అనునవియు, మరి ఏ ఆజ్ఞ అయినా యున్నయెడల అదియు
నిన్ను వలననే పొరుగువానిని ప్రేమింపవలయును అను వాక్యములో సంక్షేపముగా ఇమిడి యున్నది.
10 ప్రేమ పొరుగువానికి కీడు చేయదు కనుక ప్రేమ కలిగియుండుట ధర్మశాస్త్రమును నెరవేర్చుటయే.

| లోకము చెప్పెను | యేసు చెప్పెను |
|---|---|
| ఆజ్ఞలనుండి కట్టుబాట్లనుండి ఒకడు ఎప్పుడైతే స్వేచ్ఛగా ఉంటాడో అప్పుడు వారు స్వేచ్ఛ మరియు స్వాతంత్ర్యము కలవాడు | ఒకడు ఎప్పుడు ఆజ్ఞలను బట్టి ప్రభు ఉపదేశమును బట్టి జీవిస్తాడో, అప్పుడు ఒకడు నిజంగా స్వేచ్ఛ కలిగినవాడు |
| స్వార్థం తీసుకొనును. ప్రేమ ఇష్టమును చేయును. నన్ను గూర్చి వ్యక్త పరచును నేను కోరునది నా అవసరతను సంపూర్తి చేయును. | ప్రేమ ఇచ్చును. ప్రేమ స్వార్థమునకు చనిపోవును, మన స్వంత ప్రాముఖ్యతలకంటే స్వంత కోరికలకంటే ఇతరుల ఇష్టములను పైకెత్తును. |
| లోకము తనను ప్రేమించుకొనును కావున తన మీదే దృష్టించును.<br><br>లోకస్థులు వారికిష్టమైన వారిని మాత్రం ప్రేమిస్తారు. వారి ఆలోచనలను, వారిని .... వారిని సహించలేని కారమున ఇది జరుగును. వారు కొన్నిసార్లు ఇతరులను అసహ్యించుకొనుటలో సమర్థించుకొనుట వలన ఆత్మీయముగానున్నట్లు నటించుదురు. మరియు వారి శత్రువులను దేవుని శత్రువులుగా చేయుదురు.<br><br>ప్రేమ ఈ దినములలో ఒకని స్వంత ఇష్టములు. ఆశలు ఉత్కృష్టమైన సహజ స్వభావము పలుకుటగా కనపడుచున్నది. మన సమాజము యొక్క అనాత్మవాదము పిడివాదము చూచిన దానిని మాత్రమే నిజమనును. వ్యక్తిలో రసాయనిక చర్యలు మాత్రమే నిజమని నమ్మును. మనిషి ఒక అబ్బాయి లేక అమ్మాయి గురించి అతడు అనుకొన్నట్లుగ అతని గుండెచప్పుడు ఆధిక్యమును లెక్కించుట వలన ప్రేమను కొలుచును.<br><br>అతని శ్రద్ధలు, మెళకువ చేయుటను గూర్చి ఇతరులపట్ల అతనిలోని ఈ ప్రతిచర్యలన్నిటిబట్టి గుర్తించును. ఒకనిపట్ల అతనికిగల కోరికల భావ వ్యక్తీకరణను ప్రేమ అని పిలువబడుచున్న దానియందు అతని పులకొల్పుచున్నది.<br><br>ఈ పరిస్థితినుండి వస్తు సంబంధ స్థితి నుండి మాత్రమే చూడడం జరుగుతుంది. అక్కడ తప్పు ఒప్పులు లేవు. ఆదరణ మరియు శాశ్వత గుర్తింపు, దాని అతీతమైన మార్గదర్శక సూత్రాలు. ప్రేమ అక్కడనున్నట్లయితే ఏమేమి వ్యక్తపరచి ప్రేమ నిజమేనని కనుగొనునట్లుగా నుండి సమస్తం జరిగించుటకును అవసరము. ప్రజలు వ్యభిచారము వారి జీవితములలో అర్థమిచ్చినందుచేత న్యాయమైనట్టుగా భావించుదురు. (తీర్పుతీర్చుట) ఆ గుర్తింపు చాలా ముఖ్యమైనది అది అన్నిరకములైన ఘోరమైన జబ్బులకు వారు యిష్టపడుచున్నారు. తల్లిదండ్రులనుండి తిరస్కారం మరియు నిజమైనదాని తిరస్కరించి మోసపూరితమైన దాని పట్టుకొని కౌగిలించుటకు పూనుకొన్నదనుటకు గుర్తు. | దేవుని ప్రేమ ఇచ్చుట వలన పొందును అది త్యాగం మీద నిర్మించబడింది.<br>దేవుని ప్రేమ వ్యక్తిలో దేవుని ధర్మశాస్త్రమును ఉంచుటకంటే దానిని నిరాకరించునట్లు కనబడును. ప్రేమ ధర్మశాస్త్రమును సంపూర్తి చేయును మరియు దాని ఉద్దేశ్యమునకు మరియు కట్టుబాట్లకు ఆవలకు వెళ్ళును. అయితే ప్రేమకు వెలుపలిపోదు.<br>మనం ధర్మశాస్త్రమును రోడ్డుకు ఇరువైపులనున్న గుర్తులలాగ చూడగలము. ధర్మశాస్త్రమునకు వ్యతిరేకమైనది ఏదైనా ప్రేమ లేనితనమునకు నిర్వచనము.<br>• ఒకడు నీతిగా నటించు వ్యక్తి అయినను గాని ప్రేమగలవాడు కానట్టైన నీతి మంతుడు ఎన్నటికి కాడు. అయితే అతడు పాపము చేసినవాడే.<br>• ఇతరులపట్ల ప్రేమగా నటించినను లేక శ్రద్ధగానున్నను మరల నీతియైన దానిని చేయలేదు. నీతి మత్వం అనేది ఒకరిపట్ల ఒకరు ప్రేమ కలిగిన విధానములో ఉండటమే.<br>ప్రేమ అందరి కొరకు<br>ప్రేమ మన స్నేహితులో లేక మనకు ఇష్టమున్న వారి కొరకే కాదు. ప్రేమ మన శత్రువుల కొరకు కూడాను. మత్తయి 5 : 44లో ఇది చెప్పుచున్నది. "నేను మీతో చెప్పుచున్నాను మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్ములను హింసించువారి కొరకు ప్రార్థన చేయుడి"<br><br>46-47 వచనములలో మనలను ప్రేమించువారిని ప్రేమించుట కాదు అని ఆయన సవాలుచేయుచున్నారు.<br>మీరు మిమ్ములను ప్రేమించిన వారిని ప్రేమించిన యెడల మీకేమి ఫలము కలుగును? సుంకరులును అలాగు చేయుచున్నారు కదా! యేసు మన క్రైస్తవ సహవాసములోనున్న సహోదరులను మాత్రమే ప్రేమించుట చాలదని, మంచిది కాదని సవాలు చేయుచున్నాడు. ఇది రెండు రకములు ప్రమాణములు కలిగి జీవించుట. ఒకటి క్రైస్తవుల కొరకు మరియొకటి క్రైస్తవేతరులకు అన్నట్లు జీవించుట మంచిదికాదు.<br>దేవుని రాజ్యములో ప్రేమ కొన్ని సరిహద్దులలో మాత్రమే వివరంగా ఉండును. దేవుని ప్రేమ ఎల్లప్పుడు దేవుని వాక్యములో ఉండియుండి దాని సరిహద్దులోపలనే ఉండును. |

కొండ మీద ప్రసంగంలో మన కొరకు యేసు సూచికగా ఇచ్చిన 6 పరీక్షలును వెంబడించుదము. గుర్తుంచుకోండి ప్రతిదాని యొక్క తప్పుడు ఊహాచిత్రములలో నేర్పుగా చేయబడినవై ఆత్మీయము అని పిలువబడిన వారి స్వంత కోర్కెలు ఏలా దాచుకున్నాయో, స్వార్థపూరితమైన ప్రేమతో గుర్తించుకోండి.

## నిజమైన ప్రేమ యొక్క 6 పరీక్షలు

| తప్పుడు విధానం | యేసు విధానం | వ్యాఖ్యానములు |
|---|---|---|
| నరహత్య చేయవద్దు, నరహత్య చేయువాడు విమర్శకు లోనగునని, పూర్వీకులతో చెప్పబడిన మాట విన్నారు కదా! మత్త 5: 21 | నేను మీతో చెప్పునది నరహత్య చేయవద్దు. కోపపడవద్దు. మత్త 5 : 22 | నరహత్య తప్పు, ప్రజలను వ్యతిరేకముగా కోపపడడము కూడా అలాగే. నీవు కోపపడవద్దు అని ధర్మశాస్త్రము చెప్పలేదు. ధర్మశాస్త్రము న్యాయచట్టమైనందుచేత విపులమైన సాక్ష్యము కావాలి. ఏదైతేనేమి మనము మన పొరుగువారిని ప్రేమించినట్లయితే మనము కోపము తెచ్చుకోలేము. పగ ద్వేషముతో వారిని అసహ్యించుకోలేము. |
| మీరు వ్యభిచరింపవద్దు అని చెప్పబడిన మాట మీరు విన్నారు కదా! (మత్త 5 : 27) | నేను మీతో చెప్పుచున్నాను. వ్యభిచరింప వద్దు, మోహపు చూపు వద్దు. (మత్త 5 : 28) | ధర్మశాస్త్రము యొక్క నియమము వ్యభిచరించ కుండుట. కానీ నీవు ప్రేమించుచున్నట్లయితే వేరొకరి వెనుక మోహపుచూపు చూడలేవు. ఇది నన్ను వణికించింది. ఎంతమంది క్రైస్తవులు కోపమును మరియు మోహపుచూపును క్రైస్తవులకు సాధారణ మేనని అనుకోవడం లేదూ? |
| తన భార్యను విడనాడు వాడు ఆమెకు పరిత్యాగపత్రిక ఇయ్యవలె నని చెప్పబడియున్నది కదా! (మత్త 5 : 31) | నేను మీతో చెప్పుచున్నాను. విడాకులు లేవు వ్యభిచారమును బట్టి మాత్రమే (మత్త 5 : 32) | మనము మన శరీరేచ్ఛలను మోసుకుపోవుటకు విడాకులును వాడుచున్నాము. చాలా పరిమిత విషయ ములలోతప్ప ధర్మశాస్త్రము దీనిని అనుమతించదు. దేవుడు దీని ప్రోత్సహించాడా? నిజంగా మన భాగ స్వామిని ప్రేమించుచున్నామా? లేక మన హృదయేచ్ఛల ప్రకారంగా పరిగెత్తుటకు క్షమాపణ కొరకు చూస్తు న్నామా? |
| మరియు నీవు అప్రమాణము చేయక నీ ప్రమాణమును ప్రభువు నకు చెల్లింప వలెనని పూర్వీకులతో చెప్పబడిన మాట విన్నారుకదా? (మత్త 5 : 33) | నేను మీతో చెప్పునది యేమనగా అబద్ధ ప్రమాణములు చేయవద్దు. యథార్థత లేకుండా ఉండవద్దు ( మత్త 5 : 34) | ప్రమాణములు ఒట్లు మీరిపోవడం అనేదానికి, మన పొరుగువారిని ప్రేమించడం లేదు అనేదానికి ఉల్లంఘనకు స్పష్టమైన గుర్తు. మనము ప్రేమగలవారమైతే ఏదేమైనను మన మాటలు మనం గౌరవించాలి. మన మాటలే మన హృదయములోని నిజమైన ఉద్దేశ్యమును బయలుపరచును. |
| కంటికి కన్ను, పంటికి పన్ను అని చెప్పబడిన మాట మీరు విన్నారు కదా? (మత్తయి 5 : 38) | నేను మీతో చెప్పునది యేమనగా దుష్టుని ఎదిరింపక, నిన్ను కుడిచెంప మీద కొట్టువాని వైపునకు ఎడమచెంప కూడా త్రిప్పుము. ( మత్త 5 : 39) | మనం ప్రేమించుచున్నట్లయితే మనం స్వతహాగా పగను పెంచుకుపోము. మన మంచి మీద నిర్ణ యించ కుండా, ఐతే మన అవకాశములు క్షమాపణకై వాడుకోవాలి. |
| మీ పొరుగువానిని ప్రేమించి, నీ శత్రువును ద్వేషించుమని చెప్ప బడిన మాట మీరు విన్నారు కదా? ( మత్త 5: 43) | నేను మీతో చెప్పునది యేమనగా మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి (మత్త 5:44) | మనం మన శత్రువులను ద్వేషించకుండా వారిని ప్రేమించాలి. మరియు దేవుని భయముతో దయగలిగి మంచిగా జీవించాలి. |

ముగింపు : మత్తయి 5 : 48లో తన దృష్టిని తిరిగి నొక్కి చెప్పుచున్నాడు. మీ పరలోకపు తండ్రి పూర్ణుడైయున్న ప్రకారము మీరును పరిపూర్ణులై యుండుడి. పరిపూర్ణత : విధేయతకై మీరు ఆలోచించుటకాదు. కాని నిజంగా విధేయులగుటయే.

పరిపూర్ణత : విధేయతకు ప్రయత్నించుట కాదుకాని విధేయతలో విజయమవ్వాలి.

పరిపూర్ణత అనేది స్నేహితుడు మరియు శత్రువు పట్ల చూపించు ప్రేమ అంతా కలిసివుంది. ధర్మశాస్త్రమును యల్లప్పుడు అనుసరించుచూ, హృదయమందు, వైఖరియందు మించి ఎల్లప్పుడు దూరముగా పోవును.

# దేవుని ప్రేమ యొక్క సంపూర్ణతను వెదకుట

### ఎఫెస్సీ 3 : 14-21

మీరు ఒక ప్రశ్న అడుగుటకు అవకాశమిచ్చినట్లయితే, మీరేమి అడుగుదురు? మనం గుర్తుంచుకోవాలి. ఈ సవాలు సోలోమోనుకు ఇవ్వబడింది. అతని జవాబు చాలా గొప్పది. అతని కొరకు కాక తన ప్రజలకొరకై యున్నది.

ఆ రాత్రి దేవుడు సోలోమోనునకు ప్రత్యక్షమై - నేను నీకు ఏమి ఇయ్యగోరుదునో దాని అడుగుమని సెలవియ్యగా సోలోమోను ఈలాగు మనవిచేసెను. నీవు నా తండ్రియైన దావీదు యెడల బహుగా కృప చూపి అతని స్థానమందు నన్ను రాజుగా నియమించి యున్నావు గనుక దేవా యెహోవా, నీవు నా తండ్రియైన దావీదునకు చేసిన వాగ్దానమును స్థిరపరచుము. నేల ధూళియంత విస్తారమైన జనులమీద నీవు నన్ను రాజుగా నియమించియున్నావు. ఈ నీ గొప్ప జనమునకు న్యాయము తీర్చ శక్తిగలవాడెవుడు నేను ఈ జనులమధ్యను ఉండి కార్యములను చక్కపెట్టునట్లు తగిన జ్ఞానమును తెలివిని నాకు దయచేయుము. అందుకు దేవుడు సోలోమోనుతో ఈలాగు సెలవిచ్చెను. నీవు ఈ ప్రకారము యోచించుకొని, ఐశ్వర్యమునైనను, సొమ్మునైనను, ఘనతనైనను, నీ శత్రువుల ప్రాణములనైనను, దీర్ఘాయువునైనను అడుగక, నేను నిన్ను వారిమీద రాజుగా నియమించిన నా జనులకు న్యాయము తీర్చుటకు తగిన జ్ఞానమును తెలివిని అడిగి యున్నావు. కాబట్టి జ్ఞానమును తెలివియు నీకియ్యబడెను. నీకన్న ముందుగానున్న రాజులకైనను నీ తరువాత వచ్చు రాజులకైనను కలుగని ఐశ్వర్యమును సొమ్మును ఘనతను నీకిచ్చెదను అని చెప్పెను.

క్రై.ని ఒక గొప్ప విషయమువైపు చూపుచు కోరుతుంది అతడు ఎరిగిన వాడైనట్లయితే అతడు అడుగవలెను తరచూ మనం తలుస్తాము. జ్ఞానము మరియు తెలివి మనలను సమృద్ధి జీవములో నడుపునని కాని ఎఫెస్సీ 4లో మనం చూస్తాము. ఈ మహిమగల జ్ఞానమును ఏదోగొప్ప మర్మము కప్పియుంచినట్లుంది. ఇది క్రీస్తునందు దేవుని ప్రేమయై యున్నది. జ్ఞానము ఈ ప్రేమ నుండియే ప్రవహించును. జ్ఞానం ఈ ప్రేమ నుండి బయలు వెడలును. జ్ఞానమును ఆలోచనను మాత్రమే మనం వెదకునట్లయితే ఒక భాగం మాత్రమే సంపాదించుకొందుము. సోలోమోను ఈ జ్ఞానముతో వేరుగా తప్పి పోయెను. జ్ఞానము సుళువుగా అతిశయమునకు నడుపును. అయితే క్రీస్తు ప్రేమ ఈ విషయాలన్నిటిని అధిగమించును. మనము జీవితములో పూర్తి అర్థము తెచ్చుటకు అనేక విషయాలు తెస్తాము. కాని ఒక్క విషయము మాత్రమే సరిపోవును. ఈ ఇతర విషయములన్నియు జీవిత భాగాలు మంచి ఉద్యోగము, సంపద, సంబంధ బాంధవ్యాలు, కార్యక్రమాలు, ఆత్మయా అనుభవాలు యల్లప్పుడు బయటకు పెట్టబడును. కాని క్రీస్తు ప్రేమలో ఆలాగు కాదు. దేవుని ప్రేమతో నిండియుండుటకైనా ఈ ఉద్దేశ్యముకొరకు మనము చేయబడ్డాము. మరియు అంత మాత్రము కాక ఆయన ప్రేమ లోతైన ఆశతో నింపును.

మనకు పూర్తిగా అర్థం కాకుండునట్లుగా మనం గ్రహించగలము. దీనికై మన పరీక్ష దేవుని పరిశుద్ధ వాక్యములో మనముందు వాగ్దానములు అన్నియు వరచియుండిన వాటినుండే వచ్చును. ఈ వాగ్దానాలు రాబోవు భవిష్యత్తును గూర్చినవి మాత్రమేగాక సంఘము నందు ఆయన మహిమను పొందునట్లు చేయును. మనం ప్రతీదానిని వెదుకుచున్నాము కాని దేవుని ప్రేమ మనలను సంపూర్తిగా నింపుచున్నది. మనము కూడా సుళువైన మానవ ప్రేమ మరియు మన చుట్టూ ఉన్న విషయాలతో కలిగియున్నాము.

ఈ ఎఫెసీ 3 : 14-21 యొక్క వచనములు రెండు ప్రాముఖ్యమైన ప్రేమయొక్క ఉన్నతమైన స్థాయిని చేరుకొనునట్లు వివరించుచున్నది. రెండవ మెట్టు దేవుని యొక్క ప్రేమ అనుభవించుటకై యున్నది. అది ఒక మెట్టు మాత్రం విడిపెట్టుచున్నది. ఈ జీవితంయొక్క గురిని చేరుకునేటట్లు స్థిరపడుచున్నది. పౌలు వాటిని ప్రార్థనా గుర్తులుగా భావించి యున్నారు.

> (ఎఫెసీ 3 : 14-21) ఈ హేతువు చేత పరలోకమందును భూమిమీదను ఉన్న ప్రతి కుటుంబము ఏ తండ్రిని బట్టి కుటుంబమని పిలువబడుచున్నదో ఆ తండ్రి యెదుట నేను మోకాళ్లూని మీరు అంతరంగ పురుషుని యందు శక్తి కలిగి ఆత్మ వలన బలపరచ బడునట్లుగాను, క్రీస్తు మీ హృదయములలో విశ్వాసము ద్వారా నివసించునట్లుగాను,
>
> 17:19 తమ మహిమైశ్వర్యము చొప్పున మీకు దయ చేయ వలెననియు, మీరు దేవుని సంపూర్ణత యందు పూర్ణులగునట్లుగా, ప్రేమయందు వేరుపారి స్థిరపడి, సమస్త పరిశుద్ధులతో కూడా దాని వెడల్పు, పొడవు లోతు ఎత్తు ఎంతో గ్రహించుకొనుటకును,
>
> 18-19, 20-21 జ్ఞానమునకు మించిన క్రీస్తు ప్రేమను తెలిసికొనుటకు తగిన శక్తి గలవారు కావలెననియు ప్రార్థించుచున్నాను. మనలో కార్యసాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగువాటన్నింటి కంటెను అత్యధికముగా చేయుశక్తిగల దేవునికి, క్రీస్తుయేసు మూలముగా సంఘములో తరతరములు సదాకాలము మహిమ కలుగును గాక ఆమెన్.

ప్రార్థనా గురి : 1 ప్రేమలో వేళ్లూని స్థిరపడియుండుట . ఎఫెస్సీ 3 : 16-17 చెప్పెను

తమ మహిమైశ్వర్యము చొప్పున మీకు దయ చేయ వలెననియు, మీరు దేవుని సంపూర్ణత యందు పూర్ణులగునట్లుగా, ప్రేమయందు వేరుపారి స్థిరపడి, సమస్త పరిశుద్ధులతో కూడా దాని వెడల్పు, పొడవు లోతు ఎత్తు ఎంతో గ్రహించుకొనుటకును,



**పౌలు ప్రార్థన**

తమ మహిమైశ్వర్యము చొప్పున నేను నా మోకాళ్లును తండ్రి ముందు ఆయన కృప అనుగ్రహించవలెనని (ఎఫెసీ 3 : 14-16)

**ప్రార్థన గురి 1**

అంతరంగ పురుషునియందు పరిశుద్ధాత్మ ద్వారా శక్తితో నిండునట్లు, విశ్వాసము ద్వారా క్రీస్తు మీ హృదయములందు నివసించునట్లు మీరు ఆయన ప్రేమలో వేళ్లూని స్థిరపడునట్లు ఎఫెసీ 3 : 16 బి - 17.

**ప్రార్థనా గురి 2** పరిశుద్ధులందరితో వెడల్పు, పొడవు, ఎత్తు, లోతు క్రీస్తు ప్రేమను తెలిసికొనునట్లు, దేవుని యొక్క సంపూర్ణతతో మీరు నింపబడినట్లును, గ్రహించునట్లు ( ఎఫెసీ 3 : 18-19)

ఈ అంశం మంచిదియు మరియు కోరదగినది. ఇది పునాది.

మనము ప్రేమలోవేరుపారి స్థిరపడవలెను. దేవుని ప్రేమను దాని సంపూర్ణతలో వెదకుడి. మన జీవితములో ఆప్రేమను అనుభవించుచున్నట్లుగా మనం కొన్నింటలో గ్రహించు చున్నాము.

నిజ జీవితములో బాగానే ఖచ్చితమైన పునాదితో ముందుకు సాగుటకు అవసరమై యున్నది. మనము ఏమి లేనిదాని నుండి ప్రతి దానికి గెంతునట్లు కాదు. మనము బయలుదేరేముందు ఖచ్చితమైన పునాది అవసరము. నేను ప్రత్యేకంగా రెండు మెట్లు రక్షణను బోధించను. కాని ఈ వచనములు మనము విశ్వసించినట్లయితే నిశ్చయ పరచును. మన హృదయములో నివసించిన క్రీస్తు నందు విశ్వాసము నుండి దేవుని ప్రేమ స్థిరపడును. ఈ వచనం ఏమైనా చెప్పినట్లయితే, మనం ప్రేమతో సరిగ్గా యుండలేదని చెప్పును.

ప్రార్థన గురి -2 : క్రీస్తును ప్రేమను గ్రహించి మరియు దానిలో స్థిరపడవలెను. అయితే మనము ఒకరినొకరు ప్రేమించుట యు,దు దృష్టియుంచి ముందుకు పోవలెను. మనము మన హృదయమంతటితో ప్రాణం, మనస్సు, బలముతో ప్రేమించవలెను. సమస్త పరిశుద్ధలతో కూడా దాని వెడల్పు, పొడుగు, లోతు ఎత్తు ఎండో గ్రహించుకొనుటకును తగిన శక్తిగలవారు కావలెననియు ప్రార్థించుచున్నాము.

- క్రీస్తు ప్రేమను గ్రహించుట :- ఇది క్రీస్తు ప్రేమ గ్రహింపు యొక్క విస్తారతను గూర్చి ఇది వివరముగా చెప్పుచున్నది. సాక్ష్యంగా మనం రక్షించబడినపుడు పొందిన అనుభవము కంటే గొప్ప ప్రేమ బయటపడునట్లుగాఆ చెప్పుచున్నది. ఇది ఈ విషయములో రెండవ అనుభవముగా కనబడుచున్నది. క్రీస్తు ప్రేమ యొక్క కోణములు పొడవు, వెడల్పు, లోతు, ఎత్తు క్రీస్తు ప్రేమ విస్తారతను గూర్చి మరేమి లేదు. మనం గమనించాలి ఈ ప్రేమ యొక్క నిజమైన వివరణను దేవుని కృప వలన మనము దీనిని గ్రహించాలి.

**క్రీస్తు యొక్క ప్రేమను తెలిసికొనుటకు :-** క్రీస్తును తెలిసికొనుట అనేది క్రీస్తు ప్రేమను గూర్చి బుద్ధిపూర్వకముగా తెలిసికొనుట మాత్రమే కాదు. అది ఆయన ప్రేమను అనుభవమును పూర్తిగా అనుభవించుటయై యున్నది. ఇది మన కన్నులను తెరచినట్లయితే, మీ హృదయ ప్రవాహపు తలుపులు పూర్తిగా దించి వేసినవై, క్రీస్తు ప్రేమతోనే మన హృదయము చుట్టుకొనినట్లుగా నున్నది.

గురి క్రీస్తుతోనే పూర్తిగా నిండుకొని ఆయన ప్రక్కన మరిదేనికి, మన హృదయగదిలో చోటు లేదు. మన హృదయశ్రద్ధ మరొక వ్యక్తిలేక మరో విషయము ఏది పట్టుకొన వీలు లేదు. ఆయన ప్రేమతో మనము పురికొల్పబడి దేవుని సంపూర్ణతంటితో మనము నిండుకొనియుందుము.

**సంగ్రహ అన్వయము :** సంఘము తన కొరకు గొప్ప మహిమను వెదకుచున్నది. పెద్ద భవంతులు ప్రభుత్వ కార్యములకు మించి కార్యాములు, మంచి ప్రణాళిక ఖర్చులు, స్నేహ పూర్వకమైన తోటి పనివారు, ధారాళముగ మాట్లాడే వక్తలు, అధికమైన అనువైన యార్పాటులు గాని మన దేవుని హృదయ ఉద్దేశ్యము ఏమిటో కోల్పోపుచున్నది. క్రీస్తు ప్రేమను వెదకుట వలన మనము క్రమముగా ముందుకు పోవాలి. ఇది మనిషి దేవునిని కలుసుకొనుట. ఈ దేవుని ప్రేమ మనిషికి ప్రత్యక్షపరచబడేచోటు. ఒకసారి బయలు పరచబడుట మనిషి నిత్య మార్పు.

నీవు ఈ క్రీస్తు ప్రేమను చూడగలిగితివా? నీ సంఘముతో కలిసి క్రీస్తు ప్రేమతో నిలవబడుట చూడగలిగితివా? దేవుని స్పష్టపరచు ప్రేమను గూర్చిన జ్ఞానము లేకుండా మనము జీవించ సాహసించగలమా?

**ప్రార్థన :** ఈ దినము నేను నాకు ప్రత్యక్ష పరచమని అడుగుచున్నాను. మరియు నీ సంఘము నేను అనుకోనేది అడగబోయేది సమృద్ధిని మించి ఉండేది. నాలోనుండి పనిచేయ శక్తిగల దాని ప్రకారముగ ప్రత్యక్షపరచుము. నేను దేవుని ప్రేమను క్రీస్తులో వెదకుటకు తన సంఘమంతటిని ప్రేమించటవలన దేవుడు గొప్పగా మహిమ పరచబడులాగున ప్రత్యక్షపరచబడుటకు, వెదకుచున్నాను. నాకు తెలియని దానిని నేను వెదకుచున్నాను. దేనిని నేను గ్రహించలేనో దాని బోధపరచుమని నేను అడుగలేదు. సహోదరుల ప్రేమలో వేరుపారి స్థిరపడి యుండుట వలన క్రీస్తు ప్రేమ సంపూర్ణతను తెలిసికొనుట మరియు గ్రహించుట నేను వెదుకుచున్నాను. నాదిగా నియమించిన దాని కొరకు నేను అడుగుచున్నాను.

గగనము చీల్చుకొని నీవు దిగి వచ్చెదవు గాక నీ సన్నిధిని పర్వతములు తత్తరిల్లునుగాక నీ శత్రువులకు నీ నామమును తెలియజేయుటకై అగ్నిగచ్చ పొదలను కాల్చు రీతిగాను అగ్ని నీళ్లను పొంగజేయు రీతిగాను నీవు దిగివచ్చెదవు గాక. యేషయా 64:1-2.

దేవా! దారిచూపుము నీ శక్తిలో దేవుని సంపూర్ణత అంతటితో నింపబడి పరిశుద్ధులతో నేను గ్రహించినదానికంటే గొప్పదైన నీ ప్రేమను బయలుపరచుము. నా హృదయము ఖాళీ మరియు వెలితిగానున్నది. ఇది నీ నింపుదల కోరుచున్నది. క్రీస్తు రక్తముతో నా హృదయము, అపవిత్రములన్నింటిని దయతో కడుగుము. పెండ్లికుమారుని రాకకొరకు సరియైన ఆసక్తితో ఎదురుచూచున్న పెండ్లి కుమార్తెవలె నన్ను ఉండనిమ్ము. నేను దీనిని బయటకు తెచ్చుటకు దారి లేదు. నేను వెలితితో ఆశతో ఉన్నాను. నేను అడుగుచున్న దానిని చేయుటకు నాకు శక్తి లేదు. గానీ నిన్ను అడుగుటకు, నీ మహిమతో నింపుదల కొరకు, నీ నింపుదల లేకుండా నేను ఉద్దేశించు దానితో నీ నామము స్తుతింపబడే రీతిని మహిమపరచబడదు. దానినే నేను అడుగుచున్నాను. నా నోరు దీనిని పలుకుటలో అడ్డుపడుచున్నది. నా భాషలో వ్యాకరణము చాలా తక్కువ. నాకు చదువు తక్కువ. నీవు సమృద్ధిని మించి కార్యము చేయగలవు. నా మనవి అవివేకముగానే ఇవ్వబడినది. గానీ నీ గొప్ప నామము మహిమ పొందే ఉద్దేశ్యములో ఈ క్షయమై పోయే శరీరములో దైవిక మహిమ నిండులాగున మంచిదేదో నీకు తెలియును. దానిని పొందునట్లుగా అడుగుచున్నాను. నేను నీ పాత్రను, నన్నువాడుకో, నేను నీ మంటి కుండను, నన్ను మలచుము నేను నీ సేవకుడను, నన్ను నింపుము. నేను నీ కొరకు కనిపెట్టుచున్నాను. నేను నా బలహీన జీవితములో నీ కార్యము కొరకు ఆశతో ఎదురుచూచు

# ప్రేమ యొక్క గొప్ప తాకిడి

## 1 కొరింథీ 13

బైబిలు లోని గొప్ప అధ్యాయములలో అనుమానంలేకుండా 1 కొరింథీ 13 ఒక ప్రసిద్ధికెక్కిన ప్రేమ అధ్యాయము. దేవుని ప్రజలకు తర్ఫీదు నిచ్చేదానిమీద ఈ అధ్యాయములో మూడు ముఖ్యమైన విభాగాలు మనం చూస్తాం.

### ప్రేమ యొక్క ఉద్దేశ్యము : 1 కొరింతీ 13 : 1-3

ప్రతీ దానియొక్క ముందుకు పోయే గుణములలో దైవికప్రేమ ఉండకపోతే, దాని గొప్ప మహిమగల కార్యములు ఏవి? మన యొక్క మంచి కార్యములుగా పిలువబడేవాటియొక్క ఉద్దేశ్యములు పరీక్షింపబడుటకు చాలా మంది అంగీకరించరు. చాలామందికి గొప్ప ఉజ్జీవం, జ్ఞానం, త్యాగపూరిత కార్యములు ప్రేమవలననే ఉన్నవి. కాని ప్రతీది ఈ జరుగుచున్న వచనములలో వలనే పరీక్షకు నిల వలసిన అవసరముంది.

**వక్తృత్వము :** ఒక వ్యక్తి చాలా ధారాళముగా మాట్లాడువాడైతే, ప్రకాశించినవాడైతే, తోడివారివలన వాడబడినవాడైననూ ప్రేమలేని వాడైతే అతడు తన స్వంత ఉద్దేశ్యము అతని నాలుకను అతడు ఉపయోగించును. అయినప్పటికినీ వేలకొలది కదిలించవచ్చు, చలించవచ్చును. తాకబడును. ఇది గణగణ మ్రోగెడు తాళము వలెనే ఉండును. వేడుక సమయాలలో సంఘములో చేరి, ప్రజలు వారి కాపరులతో మరియు ఉపదేశములతో అన్ని రకములైన విఫలతను సహించినవారై యుందురు. గనుక సమూహముగా ప్రజలను రాగలుగునట్లు యుందురు.

1. మనుష్యుల భాషలతోను, దేవదూతల భాషలతోను నేను మాట్లాడిననూ ప్రేమలేనివాడినైతే గణగణ మ్రోగు గంటను తాళమునై యుందును.
2. ప్రవచించు కృపావరము కలిగినను, మర్మములన్ని ఎరుగునట్లు జ్ఞానము కలిగినను,కొండను పెకిలించు విశ్వాసము కలిగినను ప్రేమలేని వాడనైతే నేను వ్యర్థుడను.
3. పేదలను, పోషించుటకై ఆస్తులన్ని ఇచ్చివేసినను, కాల్చివేయుటకు నా శరీరము ఇచ్చివేసినను ప్రేమలేనివాడైనైతే అదినాకు ఫలితము ఏమీ ఇవ్వదు.

**జ్ఞానం :** శాస్త్రవేత్త, వేదాంతి, వైద్యుడు మరియు తత్వజ్ఞాని వారందరూ గొప్ప జ్ఞానవంతులవలే నటింతురుగాని ప్రేమ లేకుండా ఈ జ్ఞానము అతనిని మరియు ఇతరులను ఓటమి చెందించును. జ్ఞాన సముపార్జన చేసినవారు లోకమును కదిలించగలరు. ఆర్థిక వేత్త, మతవేత్త, సలహాదారుడు లేక కనిపెట్టువాడు మానవ చరిత్రమీద ఒక ప్రత్యేకతను కలిగించు ప్రత్యేక జ్ఞానమును కలిగియుందురు. జ్ఞానము వలన ప్రాముఖ్యత లేదుకాని జ్ఞానముతో ఒకడు తాను చేయునది ఏదో చేయును. అతడు ప్రేమించని వాడైతే జ్ఞానం ఎన్నటికీ గుర్తింపులేనిదే. ప్రేమతో అమాయకత్వంగా ఉండటం మంచిది. ప్రేమ సంపార్జం లేని జ్ఞానం భూ సంబంధమైన జ్ఞానం ఈ దినములలో మనము చాలా సమయము శక్తి మరియు డబ్బు జ్ఞాన సముపార్జనకు ఖర్చుపెట్టుచున్నాము. మన హృదయమును వాటి ఉన్నత విలువలతో పరీక్షించుటకు కొద్ది సమయమును ఖర్చుచేయుచున్నాము. అలాంటి సంఘములు ప్రేమ కంటే ఉన్నత డిగ్రీల గురించి వాటితో అధికంగా పనిచేసే కాపరులకొరకు సంఘాలు చూచుచున్నవి.

**ప్రేమ తత్వం (ధర్మాత్ముడైన) :** మనము తమ ఆస్తులను ఇచ్చివేసే వారిని గొప్ప త్యాగం గలవారని గొప్ప సమర్పణగలవారని తలంచవచ్చును. మన సంపదనంతటిని ఇచ్చివేయవచ్చును. మన జీవితములను త్యాగంగా ఇచ్చివేయవచ్చును గాని ప్రేమలేకుండా అంతయు నిష్ప్రయోజనమే. బాగా తెలిసి పేరు ప్రఖ్యాతులుగలిగి ఇచ్చేవారికంటే ప్రేమతో ఇచ్చేది దయార్థహృదయంతో ఇచ్చేది ఎంత అద్భుతమో నేను తలంచుచుచున్నాను. మన పేరు తెలుపబడకపోయినప్పటికినీ ఇంకనూ మనం చేయవలసినంతగా ఇచ్చుచున్నామా? గొప్ప త్యాగములు ప్రేమకు సమానములుకావు. ఎందుచేతననగా ఇది గుర్తింపు మరియు స్వార్థపూరితమైన అతిశయం అయిన కారణములు నుండి పుట్టియుండవచ్చును.

**సంగ్రహము :** మనము మన కార్యక్రమముల పరీక్షలను ప్రేమ కారణం చేత చేయుచున్నామా? స్వార్థ పూరితంగా చేయుచున్నామా? అని ఈ పరీక్ష ప్రారంభించాలి. మనలను మనము ఇతరులను మన యొక్క నిజ ఉద్దేశ్యములోలాగుననే మోసగించుటకు గొప్ప నైపుణ్యము కలిగి యున్నాము. తరుచు క్రిందదిగే విధానం మనము శ్రద్ధను ప్రేమించడం మెప్పును, జై చిహ్నం, శక్తి, మాట్లాడే అధికారం, జ్ఞానం మరియు భక్తి మూడు జీవితం మలుపుత్రిప్పగల శక్తి కలిగినవి. అయితే ఇతరులయొక్క మేలుకోరి ప్రపంచంలోకి వాటిని సరిగా పంపుటకు వారికి ప్రేమగల హృదయాలు కావాలి.

**ప్రేమయొక్కగుణలక్షణము:-(1కొరింథి 13:4-8ఎ) :** ప్రేమ అందరి వలన కోరబడుతుంది. కాని కొద్దిమంది దాని మహిమ గల శక్తి చేత పట్టుబడతారు. మరియు సమర్పణలోనికి దృష్టించుతారు. మనము ప్రేమ యొక్క నునుపుదనంను చూడగలము. వారి ప్రేమ కొనిసాగినంతకాలం వారి వివాహకాలంలో చేసిన ప్రమాణములు, తీసుకొనిన నిర్ణయంలో వుంటారు. ప్రేమ యొక్క నిజత్వం ఏమివారికి అవసరం లేదు. నిర్వచనము వలన ప్రేమ చాలా భాగంలు కలిగినవి. ఇవి యేమిలేకుండా ప్రేమ కోల్పోవును ప్రేమకు ఏడు ఉన్నతమైన నిర్వచనములు వలన ఇవి నిరూపించబడు చున్నది.

4. ప్రేమ సహించునది, ప్రేమ దయచూపించును, ప్రేమ మత్సరము పడుదు, ప్రేమ బడముగా ప్రవర్తింపదు, ప్రేమ ఉప్పొంగదు.

5.అమర్యాదాగా నడువదు. స్వప్రయోజనమును విచారించుకొనదు, త్వరగా కోప పడదు, అపకారమును మనస్సులో ఉంచుకొనదు.

6.దుర్నీతి విషయమై సంతోషపడక సత్యం నందు సంతోషించును.

7.అనిటికి తటుకొని, అన్నిటిని నమ్మును, అన్నింటిని నిరీక్షించు, అన్నింటిని ఓర్చును.

| | | |
|---|---|---|
| ప్రేమ ఓర్చును | నాచుట్టునున్న వారిని గూర్చి జాగ్రత్త తీసుకొనుటకు, వారిని వినగలిగే టట్లు శక్తినిచ్చు ఆత్మను నేను కలిగి యున్నానా? | ప్రేమ తన స్వంత సమయ పట్టిక ప్రకారం నడవదు. ప్రజలు ప్రత్యేకంగా ప్రజలను గాయపరుస్తారు. సమయాన్నే సాగదీయవచ్చా? రోగైన వ్యక్తి తనకున్న తక్కువ సమయంలోనే దేవుడిని ఆశ్రయిస్తాడు. అన్ని రకములైన ప్రజలను సరైన రీతిగా ఆదరించుటకు ప్రేమకు సాధ్యమగును. మనకు కావలసిన విధానంలో మనలను వినుటకు ప్రజలు ఉండవలెననే మనము కనిపెట్టుతాము. కానీ ఆ విధానంలో అది పనిచేయదు. ప్రతీ వ్యక్తి జాగ్రత్త కొరకు జ్ఞానము కొరకు రోగైన వ్యక్తి దేవుడిని ఆశ్రయించెను. . |
| ప్రేమ దయచూపించును | ఇతరులను గూర్చి నేను ఎల్లప్పుడు జాగ్రత్త తీసుకుం టున్నానా: | ప్రేమ దయగలదని మనం తలంచవచ్చు, దాని అవసరం చెప్పనక్కర లేదు. అయితే తరువాత ప్రేమపేరుతో జాగ్రత్తగా పరిశీలన చేస్తే ఏమి జరుగుతుంది? మనం ప్రేమను కొలుచుటకు, జ్ఞానము కలిగినవారిమి. కొలచే కప్పు అని పిలువబడే దయ మాత్రమే. ఒక వ్యక్తి దయగలవాడు కాకపోతే, సులువుగా చెపుతాము. అతడు ప్రేమ లేనివాడు. |
| ప్రేమ అసూయపడదు | మనం ఇతరుల శ్రద్ధను పొందుటకై మత్సర పడుచు న్నామా? | అసూయ పైకి వచ్చినపుడు మనం ప్రేమించు సాధనంతో పరిపాలించు అవసరం ఉంది. కొందరు చెబుతారు ప్రేమ మత్సర పడుతుంది. కారణమేమంటే అది ఇతర వ్యకులను కోరుతుంది. ఏదేమైనా నిజమైన ప్రేమ ఇతర వ్యక్తుల శ్రద్ధకు ఇచ్చి వేసుకుంటుంది. ప్రేమ తనకు తనకు తాను కట్టుబడి యుండే బదులు వ్యక్తుల మేలు కోరి తెచ్చుకొనును. |
| ప్రేమ డంభములు పలుకదు | నేను సాధించిన వాటి గురించి గొప్ప చెప్పుచున్నానా? | ఒకసారి ఒకడు డంభములు పలికితే సంభాషణ అంశములు విడిచిపెట్టి పాత్రలు వాడుకుంటునట్లు కనబడును. డంభములు ఒకని హెచ్చించుకొని , ఇతరులను కించపరిచే విధంగా కనబడును. ప్రేమ ఇతర వ్యక్తులలో మంచి విషయములు చూడ అవసరత ఉంది. వెంటనే ఏదైనా కనబడకపోతే నిశబ్ధంగా ఉండవలసినిన అవసరం తరుచుగా ఉంది. |
| ప్రేమ ఉప్పొంగదు | ఇతరులకంటే నాకు నేను మంచివాడననే అనుకుంటినా? | ఢంబము ఒకని యొక్క సాధించిన విషయములను గూర్చి మాట్లాడుతుంటే ఉప్పొంగడం అనేది మనసున ఉంటుంది. ఉప్పొంగడం అనేది దాని క్రింద ఫలములు, ముడుచుకోవడం, వైఖరి, వ్యాఖ్యానములు, చేతిని ఇవ్వకపోవడం కాక ఇతరులతో సాధారణంగా ఉండును. ప్రేమ ఇతరులపై గౌరవాన్ని ప్రాధాన్యతను ఇస్తుంది. |
| ప్రేమ అమర్యాదాగా నడవదు | ఇతరుల శ్రద్ధను ఆకర్షించుటకు వింతగా ప్రవర్తిస్తున్నానా? | అమర్యాదా విధానములు ఒకని తమవైపు వారి శ్రద్ధను చిత్రంగా ఆకర్షించును, విచిత్రమైన లేక మోటు ప్రవర్తన ఇతరుల యొక్క మనస్సును ఆకర్షించును. మనవైపు మనం ఆకర్షించుట అనేది అవసరతలలో నున్న ప్రజల పట్ల శ్రద్ధ వహించడం అనే ప్రేమ ఉన్నచోటుకు వ్యతిరేకం. మనము ఇతరుల వైపు దృష్టించాలి. |
| ప్రేమ ప్రయోజనం కోరదు | ఇతరులు ఇష్టపడుచున్న వస్తువును వారికంటే నేను వాటిని ఇష్టపడుచున్నానా? | మనం మన సంక్షేమమును వెదుకుచున్నప్పుడు, మనం ప్రేమించుటకు సాధ్యపడదు, ప్రేమ ఇతరుల సంక్షేమమును వెదుకుతుంది. మనం మన గురించి ఆలోచించుకుంటే మనకు మనం ఆలోచించి, ఆదరించుకుంటున్నాం. మనం అబద్ధం చెప్పినప్పటికీ మోసగించుట వెనుక సణుగు గొణుగు, అపవాదం మోపిన మొదలగునవి అవసరతలకొరకు వాడుచున్నాము. |
| ప్రేమ త్వరగా కోపపడదు | మనకు కష్టం కలిగించు వారి పట్ల మనము ఏలాగు ప్రతిస్పందించు చున్నాము. | నిజమైన ప్రేమ సులువుగా కదిలించబడదు. నటించు ప్రేమ దాని స్థానమును త్వరగా మారును. అతడు తన నిమ్మిత్తము జీవించినపుడు దాని సూత్రముల వలన జీవించుట అసాధ్యము. త్వరగా కోపపడినపుడు మనం కొంత అసౌకర్య మును కలిగియుండుము. మన అతిశయము కనీసం కొట్టబడుతుంది. ప్రేమ నిశ్చయం మాత్రం మార్చబడదు. |
| ప్రేమ అపకారమును మనస్సులో ఉంచుకొనదు | నేను ద్వేషమును తిరస్కరించు చున్నానా? ఇతరులను క్షమించు చున్నానా? | ప్రేమ ద్వేషమును తెచ్చుకొనదు. గాయపడిన, కష్టం కలిగిన మరియు అది అనాధారణ కలిగినను కాని ప్రేమ ఎప్పుడు క్షమించును. అది తప్పులు జ్ఞాపకాలను ఉంచుకొనక, పగ తీర్చుకొనుటకు ప్రణాళిక వేయదు. ప్రేమ తప్పులను వాటి లెక్కలను తుడిచివేసి ప్రతిదినము ఇతరుల అవసరములను గూర్చి జాగ్రత్తకై ప్రయత్నించును. |
| ప్రేమ అవినీతియందు సంతోషించదు. | నేను సద్గుణము విషయము లందు సంతోషించు చున్నానా లేక బలత్కారము నందు సంతో షించుచున్నానా? | మనం లేక ఇతరులు చెడ్డ ప్రవర్తనలో నియమించ బడ్డారనుకోండి. నిజంగా ప్రేమ హృదయం గలవారు సంతోషించరు. ఇతరుల యొక్క చెడ్డ ప్రవర్తనయందు ఆనందించుట మనం చూస్తాము. వారు దానిని ఏమియు తెలియని వారని అనుకుంటాం. గాని ఉద్దేశ్యపూర్వకంగా చెడుగు నందు ఆనందించుట దానితో సహవాసంచేయుటయే అక్కడ ప్రేమ లేదు. |

| | | |
|---|---|---|
| **ప్రేమ సత్యమునందే సంతోషించును.** | ప్రజలమీద సత్యమును స్వాగతించుటకు, ప్రజలను ఉద్యుక్తులను చేయుటకు ప్రసంసించుటకు ప్రయత్నించు చున్నామా? | ప్రేమ సత్యము వలన వినయముతో కూడినదై యుండవచ్చును. వాని సత్యము కొరకు లోతైన సహవాసం కొరకు ఇంకను అది కనుగొంటుంది. ప్రేమ సత్యమును కప్పివేయదుగాని అసత్యమును బయటకు తీసుకొని వచ్చేదే ప్రేమ. ప్రేమ స్నేహం తరుచు సత్యం ఎక్కడ వెలుగువలె ప్రకాశించునో అక్కడ, అవిశ్వాసము విరిగిపోతుందో ఆచోట. |
| **ప్రేమ అన్నింటిని సహించును.** | నా జీవితంలో కఠినమైన సంగతులను భరించితినో వాటి యందు కొనసాగగలనా? | వ్యక్తిగత సమస్య విలువలేనిది. ప్రాధాన్యత లేనిదిగా చెప్పవచ్చు వివాహబంధాలు లాంటివి. అన్నింటిని సహించుట వలన గొప్ప ముఖ్యత వత్తిడిలను ప్రేమ నిలుచును. పాపము ఖచ్చితమైన నైతిక హీనత, ఇట్టి బురదనీటినుండి తెల్లని లిల్లీ పుష్పం వచ్చినట్లుండును. |
| **ప్రేమ అన్నింటిని నమ్మును** | నేను దేవుని సహాయ ముసకై చూచుటకు సాధ్యమేనా? బలము మరియు ప్రతి కష్టమైన పరిస్థితిని తిరిగి నూతన పరచుచున్నామా? | ఇది ఈనాటి సహనము గూర్చి తెలుపుచున్నది కాదు. లేక క్రైస్తవ ఐక్య సూత్రమును చెప్పేది కాదు. కాని ఇది ప్రజలు మరియు జీవితమునకు అవసరమైన వైఖరి. అది ప్రతి వ్యక్తి యొక్క సంపూర్ణ గౌరవము మరియు నిరీక్షణ ఆదరించుటకు సాధ్యమైనది. మరియు వయస్సుయొక్క ప్రతి విషయం చెడు సూచిస్తుందనే నమ్మకము నుండి కాపాడును. |
| **ప్రేమ అన్నిటిని నిరీక్షించును** | నేను ప్రతి సంబధాన్ని మరియు వ్యక్తితో ఆదరణ కలిగి వున్నానా? నిరీక్షణతో జరిగి పోయిన దానిని తృణీకరించుదునా? | ప్రేమ గ్రుడ్డిదైన రాజ్యముగాదు. - కాని దాని విశ్వాసము వలన అది వెంబడించును. ప్రతి దినము అది ప్రతి బాంధవ్యమును ప్రత్యక్ష అవకాశమును చూచుచు ముందుకు సాగును. అది దేవుని నిరీక్షణలో జీవించి దేవుని కృపతో చీకటి స్థలములోకి వెలుగిచ్చుచు సాగునది. |
| **ప్రేమ అన్నింటిని ఓర్చును** | నేను వేటిని బహుమతిగా ఇవ్వాలనుకున్నాను ఇష్టములేని వాటిని విడిచిపెట్టాలను కుంటున్నానా? | ప్రేమ ఓర్చును ఎందుచేతనంటే దేవుని ప్రేమ క్రీస్తులో సహనం కలిగివుంది. మన ప్రేమ దానిలో పరిమితి వుందికాని దేవుని ప్రేమ మనలను నింపినపుడు ఏది దానిని ఆపదు. దేవుని ప్రేమ సిగ్గు, అవమానం, చెడుగు, ఓర్చును దేవుని ప్రేమ దీనమైనదిగా క్రీస్తు వలె అన్నింటిని ఓర్చును గనుక మనం ఆ ప్రేమను పొందుకోవాలి. |
| **ప్రేమ శాశ్వత కాలముండును** | చివరిగా దేవుని బలవంతపరిచే ప్రేమయందు నేనున్నానా? | దేవుని ప్రేమలో కాలపరిమితులు లేవు. దేవుని ప్రేమ సూర్యాస్తమయముతో ఆగిపోయి కొత్త వారంలో ప్రారంభం కాదు. దైవిక ప్రేమ యల్లప్పుడు సమయ, మరియు నిత్యత్వం ద్వారా ముందుకు సాగును. రాత్రి చీకటిలో దేవుని నిత్య వెలుగు అక్కడ వుండదు. ప్రేమ బయటకు ప్రకాశించునది. మరియు త్యాగముతో చెడు ముసుగు అంతటిని దూసుకొని పోయేది. |

ప్రేమయొక్క సహించు లక్షణము:-(1కొరింథి 13:8 -13)

ప్రేమ శాశ్వతకాలముండును అనే వాక్యము వంటి పొడుగ్గా వచ్చేటి వివరణకు సంబంధించి చివరి వాటికి మనము ఖచ్చితంగా వివరణను చెప్పలేము. పై వచనములలోనున్న ప్రేమ యొక్క రాజీలేని మహిమ కరమైన వివరణ ప్రతి మాటల్లో ఎంతో అద్భుతముగా నున్నవి. అయితే పౌలు ప్రేమను వర్ణించుట కంటే గొప్ప ఉద్దేశ్యమును కలిగి యున్నాడు. ఆయన ఎక్కడ స్వార్ధం ప్రాముఖ్యంగా వచ్చిందో మరియు దేవుని ప్రేమ వారిస్వంత కోరికలకొరకు దేవుని ప్రేమను వాడుకుంటున్నచోట ఆయన దీనిని తీసుకొనవలెనని కోరుచున్నాడు.

ప్రేమ సహించునది కావున అది మన జీవితములను తీర్చు చేయును ( తీర్చును). మనం అనేక వరములతో ఉండవచ్చు. వరముల కొరకు ఎంతో వెదకవచ్చు. కాని ఈ ప్రేమ ఈ వరమును ప్రకాశించునట్లు చేయును. వివిధ భాషలలో మాట్లాడుట కొందరిని ముగ్ధులను చేయవచ్చు. కాని ప్రవచనములైనను చివరకు నిలచిపోవును. ఆవ్యక్తి ప్రేమలేనివాడైతే వరములు మన హృదయాలను ప్రేవ వశపరచుకొననివ్వకపోతే, వరములు తప్పుగా వాడబడతాయి.

ప్రేమ భారముకాదు. అయినను అది చాలా అద్భుతమైన, భావమును ఉత్పత్తిచేయును. ప్రేమ నిర్నిమిత్తముగా వేరొకరికి నిన్ను ఇచ్చుటకొనుటకైన సమర్పణ అయివుంది. ప్రేమ ఆగిపోయినట్లయితే అప్పుడు మనకు తెలుసు అది ఇంకా ప్రేమించలేదు. ప్రేమ ఆటంకములు వ్యక్తిలో కనుగొన్నట్లయితే అసాధారణత్వము, వరములకై చూచిన అప్పుడు మనము గమనించవచ్చు. ఆ ప్రేమ కోరికగానే నున్నది. లేక వశీకరణములోనున్నది. మీరు మంచి ఆరోగ్యము, చురుకుగా, యవ్వనము, అందముగా నున్నప్పటికిని, కాలము అనుకొనని, కోరని మార్పులను వ్యాధి, నీరసము, చర్మము ముడత పడుట మరియు ప్రేమ భావమును కోల్పోయే స్థితిని తెచ్చును. స్వచ్ఛమైన నిజమైన ప్రేమ ఎన్నడు ఓటమి చెందదు. ఎందుచేతనంటే ఎన్నడు అది విడిచిపెట్టదు. అది విడిచి విడిచి పెట్టలేదు. ప్రేమ బలము వ్యక్తిలో నీవు ఏమి చూచావు అనే దాని నుండి పుట్టినది కాదుగాని ఆ వ్యక్తికై నీలోనున్న సమర్పణయై యున్నది. నిజమైన ప్రేమ ఆగిపోదు

"ప్రేమ శాశ్వత కాలముండును, ప్రవచనములు అయినను నిరర్ధకమగును. భాషలైనను నిలచిపోవును; జ్ఞానమైనను నిరర్ధకమగును మనము కొంత మట్టుకు ఎరుగుదుము. కొంతమట్టుకు ప్రవచించుచున్నాము, గాని పూర్ణమైనది వచ్చినపుడు పూర్ణముకానికి నిరర్ధకమగును. నేను పిల్లవాడినై యున్నప్పుడు పిల్లవానివలె మాట్లాడితిని, పిల్లవానివలె తలంచితిని, పిల్లవానివలె యోచించితిని, ఇప్పుడు పెద్దవాడినై పిల్లవాని చేష్టలను మానివేసితిని. ఇప్పుడు అద్దంలోచూచినట్లు సూచనగా చూచుచున్నాము. అప్పుడు ముఖాముఖిగా చూతుము. ఇప్పుడు కొంతమట్టుకే ఎరుగియున్నాను. అప్పుడు నేను పూర్తిగా ఎరుగబడిన ప్రకారం పూర్తిగా ఎరుగుదును.కాగా విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ ఈ మూడును నిలుచును. వీటిలో శ్రేష్ఠమైనది ప్రేమయే." 1కొరింథి 13: 8-13).

# వివాహ సంబంధమైన ప్రేమ

**భర్తలారా, మీ భార్యలను ప్రేమించుడి. ఎఫెసీ 5 : 25**

**ఉపోద్ఘాతము :** మనము అడుగవచ్చు. ఎందుకు పురుషుడు మాత్రమే ప్రేమించుటకు వివాహమందు ఆజ్ఞాపింపబడెను? ప్రశ్న విలువైనదే ఎందుచేతననగా అది వివాహములో వివిధ అవసరములమీద దృష్టి ఉంచుచున్నది. భార్య ఆమె లోబడడం యొక్క కష్టములు ఆమెకు ఉన్నాయి. భర్త అతని ప్రేమలో అది పవిత్రంగాను, నిశ్చయంగాను ఉండుటలో సంపూర్ణుడగా ఉండుటకు అతడు పిలువబడెను. ప్రతీ వివాహమునకు భర్త ప్రేమ అవసరమై ఉన్నది. దయగల నాయకులు మరియు మంచితనం ఫలితం ప్రేమ. నీవు ప్రేమ లేకుండా వాటిదగ్గర పనిచేస్తే నీవు గొప్ప సమస్యలు కనుగొనగలవు. ఉద్యోగము, భార్యను తీసుకునేముందు నీవు ఏమి పొందుకుంటున్నావో పరీక్షించుకోండి. ఆ వ్యక్తిని సేవించగలవా? ఎందుకు ప్రేమ ప్రాముఖ్యమైనదో చెప్పగలవా?

భర్తగా నీ ప్రేమ మీ యింటివారి అందరిలో దేవుని సంతోషమును మోసుకునిపోయే నిశ్చయతను అది కనుగొనాలి. ఈ విషయంలో ప్రేమ ఐక్యత అని పిలువబడే దానికి దేవుని సూత్రముల విషయమై రాజీపడుటకాదుగాని పట్టుదల కలిగి నీ భార్యకు అవసరమైన జాగ్రత్త మరియు నాయకత్వము ఇచ్చుట అయివున్నది.

ప్రేమ నిర్వచనం ఓర్పు, దయగలది అని కూడా ఉంది. ప్రేమ ఉప్పొంగదు, అతిశయపడదు. ప్రేమ అందం, ఏది మంచిదో దానియందు రాజీపడుటలోను, ఏది నీచమైనదో దానిని అంగీకరించని విధానం కూడా కాదు. కానీ పరీక్షిస్తే ఇచ్చే స్వభావమును అది రుజువు చేయుటలో ఉంది. ప్రేమ మనము చేయడానికి కష్టమైనది. ఏదోదానిలో కనుగొనగలము. బలవంతపెట్టుట కంటే కనిపెట్టుట యందు అతిశయించును. ఇతరులు ఆశించకపోయినను తన అజమాయిషిని పొడిగించును. ఒకని స్వంత విషయాల కంటే ఇతరుల అవసరములను సంపూర్తి చేయును. ఒకనియొక్క బలహీనతలను మరియు పాపములను గ్రహించుటకంటే అతని అతిశయమును వ్యాఖ్యానము కొరకు అందించుటకు విజ్ఞాపన చేయును.

చివరిగా నిర్వచనము వలన ప్రేమ ఆగిపోదు. ప్రేమ అన్నిటిని సహించును, అన్నిటి నమ్మును, అన్నిటిని నిరీక్షించును, అన్నిటిని ఓర్చుకొనును. చాలామంది అనుకుంటారు ఈ విధమైన ప్రేమ నిజం కాదు. ఉదయకాలపు మంచువలె ఉండి సూర్యుడు ప్రకాశించగానే అది మాయమై పోవును అని అనుకుంటారు. ఇది ఎందుచేతననగా వారు దేవుని ప్రేమగూర్చి తెలుసుకొనలేక పోవుటవలననే కాని మీరు తెలుసుకునేదేమంటే మీ వివాహము దేవునిని తెలుసుకున్నందుచేత మహిమగల సంబంధమై యున్నది. మరియు మీ వివాహము ఆశీర్వదించబడినదై ఆయన ప్రేమ చేత భద్రపరచబడినది.

మనిషి అనుకుంటాడు తన స్వశక్తిమీద ప్రేమను కొనసాగించుకొని రాగలడు అని అతడు పొరబడుచున్నాడు. చాలా విషయాలలో మన ప్రేమ ఓటమి చెందినట్లు త్వరగా కనుగొనగలము కూడాను. అయితే దేవుని ప్రేమ ఎన్నడూ ఓడిపోదు గమనించండి. దేవుని ప్రేమ అధికంగా స్పష్టంగా కనబడుతుంది. అయోగ్యులైన ప్రజలందరి కొరకు తన దయా కార్యమువలె తన అద్వితీయ ప్రియ కుమారుని మరణించుటకు ఇచ్చెను. యేసు సరాసరి సిలువ దగ్గరకు వెళ్లెను. ఆయన తన హక్కులన్ని విడిచిపెట్టుకుని మరణించుటకు తనను అర్పించుకొనెను. ఆయన ప్రేమ ఆయన మరణము వలన ఆగిపోదు. జ్ఞాపకం ఉంచుకోండి ఆదేవుని ప్రేమను ఇవ్వాలని మీరు భారముగలిగి ఉంటే క్రీస్తు జీవితములోని మాదిరివలె మాత్రమే కాక క్రీస్తును వెంబడించువారిగా మీ జీవితంలోనికి, వివాహములోనికి సరాసరి ఆప్రేమ తేవలయును. మనలను దేవుడు ప్రేమించునట్లుగానే ఒకరినొకరు ప్రేమించునట్లుగా ఆజ్ఞాపించుచున్నాడు. కొందరు అంటారు దగ్గరగా ఉన్నవారిని ప్రేమించుట చాలా కష్టమని, నేను దీనిని గూర్చి ఖచ్చితంగా చెప్పలేను గాని ఆయనను ప్రేమించుటలో మీరు నమ్మకస్థులు అయితే దేవుని దగ్గరనుండి వచ్చు మీ ప్రేమ నిస్వార్ధమైనదై, దయగలదై ఓర్పుగలదై మరియు పట్టుదల గలిగి భూమిమీద సాధ్యమైనంతమట్టుకు సుందరమైన సంబంధములను ఉండునట్లు దేవుడు మిమ్ములను నడిపించును. దేవుడు మిమ్మును తన ప్రేమతో మిమ్ములను సమృద్ధిగా దీవించును గాక !

# ప్రేమ మరియు క్రమ శిక్షణ

**హెబ్రీ 12 : 4-13**

బైబిల్‌లో చాలా శక్తి కలిగిన వచనములలో ఇది ఒకటి. హెబ్రీ 12వ అధ్యాయంలో ఇవ్వబడినది. ప్రభువు తాను ప్రేమించు కుమారుని శిక్షించి తాను స్వీకరించు కుమారుని దండించును. హెబ్రీ 12 : 6. మనం ప్రేమ మరియు క్రమ శిక్షణకు కఠినమైన సమయము నిలుపబడియుండుట కలిగియున్నాము. మనం ప్రతీ కుమారుడు తప్పక దండించబడును అన్న విధానముతో కఠినమైన సమయము కలిగియున్నాము.

**ప్రతి క్రైస్తవుడు ఈ అంశములు కొన్ని గమనించండి.**

**నాకుమారుడా!**

దేవుడు తన పిల్లలు కాని వారికంటే తన పిల్లలైనవారితోనే భిన్నంగా వ్యవహరించుచున్నాడు. తల్లిదండ్రులు తన స్వంత పిలల్ల పైన మాత్రమే అధికారము కలిగియుంటున్నారు. ఇది నిజముగా భాగమైనది. ఎందుచేతననగా తనకు సంబంధించిన వాడు మరియు ఆబిడ్డను గూర్చి అర్థముచేసుకొనినవాడు స్వచ్ఛమైన క్రైస్తవులు తన కుమారులు. వారిలో ప్రతీ వారు క్రమశిక్షణ సమయము ద్వారా తీసుకుపోబడుచున్నారు.

**దేవుడు ప్రేమించినవారు:** తనను ఎరుగని వారిని ప్రేమించుటకంటే ప్రభువు తన పిల్లలను ప్రేమించు విధానం భిన్నమైనది. ఈ ఉపదేశం నుండి రెండు రకములైన ప్రేమలు మనము సమకూర్చుచున్నాము. సాధారణమైన ప్రేమ సాధారణమైన మంచితనములోనుండి ప్రదర్శింపబడి తన పిల్లలైనవారికి ప్రత్యేకమైనదిగా ఉన్నది. దేవుని కార్యములు తన పిల్లల పట్ల భిన్నంగా ఉన్నాయి. వారితో దేవుడు ప్రతిస్పందించిన విధానంలో వారు తెలియకుండా ఉన్నట్టితే వారితో దేవుడు చేసిన కార్యములు అప్పుడు అర్థం చేసుకొనలేడు.

**ఆయన క్రమ పరచును :** మనం ఆశ్చర్యపోవచ్చు. క్రైస్తవేతరులకంటే క్రైస్తవులను ఎందుకు ఆయన క్రమ పరచుచున్నాడు? క్రైస్తవుడు మంచివాడు కాడా? ప్రశ్న తప్పుగా అడుగబడినది. మనం క్రమ పరచబడితిమి గనుక మంచివారమైతే వెళ్లవలసిన దూరం ఎంతో ఉంది. క్రమశిక్షణ అనగా అర్థం తన చిత్తమును బాగుగా అర్థంచేసుకొనుట కొరకై యున్నది. మనం ఆలోచించక మోసగింపబడితిమి. అది తన పిల్లలు క్రమపరచ నవసరం లేదు అని. మనలో క్రమశిక్షణ అక్కరలేని బిడ్డను మనం కనుగొనగలమా? మీ బిడ్డ ప్రకృతి సిద్ధముగా మంచి చేయుటకు వంగుతాడా? మంచిచేయుట అనేది మనం చేయుటకు తర్ఫీదు పొందుట.

**ఆయన దండించును :** ప్రభువుతన క్రమశిక్షణతో కఠినము తెచ్చుకొనినట్లున్నాడు. ఆయన మనలను ఏ పనిలేని వారివలె ఒక మూలనుండుటకు మనలను కోరడంలేదు. దండించుట అనేది ఒక వస్తువుతో సహజంగా కొట్టడంగా ఉంది. ప్రశ్నేలేదు. ఎవరికి దండన తీసుకోవడంలో, ఇష్టం లేదు కాని మరల తెలివితక్కువ కార్యములు చేయకుండునట్లు ఉపయోగకరంగా అది చేయును. దీనిని మనం మొదటి స్థలంలో మనం దండన పొందకుండగనే ఉందుము. వాస్తవిక సత్యమేమిటంటే రోగి యొక్క పత్యము లాంటిదై, బిడ్డ గర్వము నుండి గుణము నుండి వినయముగా నుండే వైఖరికి క్షణములోనే మారగలదు. మనము ఈ కోపపడని విధానం ద్వారా సత్యం యొక్క అర్థం కనుగొనగలము. దీని యొక్క ఉద్దేశ్యం భవిష్యత్తులో గొప్ప తెలివితక్కువ తనమునకు చేరక ముందే ఆబిడ్డను కాపాడుటయై యున్నది.

**తాను అంగీకరించు ప్రతి కుమారుని :** ప్రతి క్రైస్తవుడు ఈ అవమానకరమైన దండనను ఎదుర్కొనడు అని తలంచుటకు మనం ఇష్టపడతాం. ఒకే ఒక్కసారి గొప్ప అవసరం ఉంటాదని మనం తలుస్తాం. ఎంతో పనికిమాలిన వారికి సహితం ఈ దండన అవసరం. ఖచ్ఛితంగా శుద్ధి చేయబడిన మరియు తర్ఫీదు పొందిన వారికి కాదు అని అనుకుంటాం. ఏదేమైనను మనది పొరపాటు. మనం దేవుని బిడ్డ అయినట్లయితే ఆయన మనలను దండించును. చివరిలో దేవుడు తన బిడ్డలైన ప్రతీవారి క్రమశిక్షణకు ఆయన బాధ్యుడై ఉండును. నేను దేవునిని అనేకసార్లు అడిగాను తన బిడ్డను క్రమంలో పెట్టమని, ఎందుచేతననగా ఎదిరించు ఒక సహోదరునితో నేను సరియై రీతిలో సంప్రదించకపోయాను.

**ఇక్కడ కొన్ని క్లుప్త మాటలు :**

- ప్రతీ క్రైస్తవుడు దేవుని తర్ఫీదు కార్యక్రమములో లిఖించబడిన వాడే. క్రైస్తవేతరులు విడిచిపెట్ట బడ్డారు.
- దేవుడు తన తర్ఫీదు కార్యక్రమంలో భాగంగా దండన, క్రమశిక్షణ అనేవి వాడుచున్నాడు.
- తన పిల్లలైన ప్రతీవారి క్రమశిక్షణకు దేవుని ప్రేమ కారణమై యున్నది.
- దండనలు ఉపయోగకరమైనవే కాని అర్థంలేనివి కావు. లేదా బలవంతమైనవి కాదు.
- దండనలు ఉద్దేశ్యపూర్వకమైనవి...... అది తన పరిశుద్ధతను మనము పంచుకొనడము.
- క్రైస్తవుడు స్వతహాగా మంచిని చేయలేడు కాని అతనికి తర్ఫీదు అవసరం.
- ప్రభువు తన అవసరతలను బాగుగా ఎరిగినవాడై యుండును. మరియు మనలను ఎలాగు ఉపయోగించుకోవాలో బాగుగా ఎరిగినవాడై యున్నాడు.

ప్రభువు మనలను క్రమపరచుచున్న మన సమయాల ద్వారా దేవుని ఉద్దేశ్యము యొక్క దృష్టిని కోల్పోకూడదని అడుగుచున్నాడు. అది గాయపడినది. దేవునికి వ్యతిరేకంగా ద్వేషం తెచ్చుకొనుటకు మనం శోధించబడతాము. మనం మన సమయాన్ని కోల్పోయే విధంగా అనుమానపు అగ్గిపుల్లలను వాడుకొని అగ్నిని రగులబెట్టుకొనుచున్నాము. కాని మనం ఆశ్చర్య పోతాం. దేవునికి మనలను శిక్షించడంలో ఒక ఉద్దేశ్యం ఉంది. మనం శోధించబడుటకు రెండు తప్పుడు విధానాలు ఉన్నాయి.

1. **తేలికగా తీసుకోవడం:** మరొక మాటలో చెప్పాలంటే క్రమశిక్షణనుండి మనకు ఏవిధమైన లాభంలేదు. దాని అంశం మనకు దొరకదు. దీని అర్థం మనం భవిష్యత్తులో మరింత కఠినమైన క్రమశిక్షణ మనకు అవసరము.
2. **విసిగిపోయాం :** మరొక స్పందన ఏమంటే విడిచిపెట్టడం. దేవుని హస్తం మనకు వ్యతిరేకంగా నుండుటవలన మనం ముంచివేయబడ్డాం. క్రమశిక్షణ పాఠమును మనం ప్రక్కన పెట్టుటకు ఇది మరొక కారణం. మన జీవితంలో ఒక భాగంలో అభివృద్ధి చెందుట గురించి తీవ్రంగా తీసుకొనుటకు బదులుగా మనం విడిచిపెడుతున్నాం. తరుచు మనం దేవునికి వ్యతిరేకంగా విమర్శించే ముసుగుతో దీనికి మారువేషం వేయుచున్నాం. ప్రేమ మనలను తర్ఫీదు ఇచ్చుచున్న దేవునితో సంధించుటకు లెక్కలేనన్ని సార్లు మనలను తీసుకుని వచ్చుచున్నది. మనం ఆశ్చర్యపడనవసరం లేదు. దానికి బదులుగా దేవుడేమి తెచ్చుచున్నాడు అనే దానిగూర్చి మనం అధికంగా ఆలోచించాలి, కనిపెట్టాలి. ప్రేమ దృఢమైనది ఎందుకనగా మన ముందున్న పందెములు కూడా ఉన్నతమైనవి. బిడ్డ నీ విధానములు అలవాట్ల కొరకు గౌరవము చూపించనట్టైతే బిడ్డను విడిచిపెట్టవద్దు. బిడ్డ నిన్ను పోటాపోటీగా సహించినట్టైన దానిని ప్రక్కన పెట్టండి. అయితే అతనిని క్రమశిక్షణలో పెట్టండి. అతని నుండి నీవు గొప్ప తర్ఫీదును చూడగలవు.